ప్రజాశక్తి

సోమవారం 7 ఏప్రిల్ 2025 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

కస్తూర్బాగాంధీ బాలికా కళాశాల

బాలికల భవిష్యత్తుకు భరోసా

- కేజీబీవీలో ఉత్తమ విద్యాబోధన
- 6వ తరగతి నుంచి ఇంటర్ వరకూ అవకాశం
- ప్రవేశాలకు మొదలైన దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పేద, అనాథ బాలికల కోసం ఏర్పాటు చేసిన కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయాలు (కేజీబీవీ) వారి విద్యకు భరోసాగా నిలు స్తున్నాయి. ఇక్కడ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా బోధన అందిస్తున్నారు. దీంతో వీటిలో ప్రవేశాలకు ఏటేటా డిమాండ్ పెరుగుతోంది. సాధారణ విద్యతో పాటు ఒకేషనల్, కంప్యూటర్ విద్యను ఇక్కడ అందిస్తున్నారు. ఆంగ్ల బోధన, ఉచిత భోజనం, వసతి, పుస్తకాలు, యూనిఫాం తదితర సౌకర్యాలు అందిస్తున్నారు.

యర్రగొండపాలెంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఏడాదికి 40 మంది వంతున 6వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు 7,8 ▶ 7లో

ప్రభుత్వ భూముల్లో

'రియల్' వ్యాపారం

- పేపర్ల మీద ఒప్పందాలు
- అమ్ముతున్న వైసిపి నాయకులు
- కొంటున్న టిడిపి నాయకులు
- నిద్రపోతున్న రెవెన్యూశాఖ

ప్రభుత్వ భూమిలో నిర్మిస్తున్న గృహం

ప్రజాశక్తి-శింగరాయకొండ

దొంగలు దొంగలు ఊళ్లుపంచుకున్నారన్న సామెత మనం వినే ఉంటాం. ఇదే తరహాలో శింగరాయకొండలో ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ తెలుగుదేశం, వైసిపి నాయకులు అమాయక పేదలను బలిచేస్తున్నారు. ఈ ఘటనలు రోజు ఒకటి వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. శింగరాయకొండ బాలాజీ నగర్ వద్ద సోమరాజు పల్లి సర్వేనెంబర్ 659 /3 లో ఎ.2.74 సెంట్ల ప్రభుత్వ భూమి ఉంది. దాని గత ప్రభుత్వం హయాంలో వైసిపి నాయకులు అమ్మేందుకే ప్రయత్నించారు. స్పందించిన అప్పటి రెవెన్యూ అధికారులు ఇది ప్రభుత్వ భూమి అని, ఈ భూమిలోకి ఎవరు వెళ్లినా శిక్షార్హులంటూ హెచ్చరిక బోర్డు పెట్టారు. రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డు పెట్టిన తర్వాత దాని గురించి పట్టించుకోలేదు. ఈ క్రమంలో వైసిపి నాయకులు ఆ భూమిని అమ్మేశారు. అయితే ఆ భూమి లోకి ఎవరు వెళ్లలేని పరిస్థితి. ప్రస్తుతం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి నాయకుల వద్ద నుంచి టిడిపికి చెందిన కొందరు నాయకులు భూములను తక్కువ ధరకు కొనుగోలు చేశారు. అందులో కట్టడాలు మొదలుపెట్టారు. 659 సర్వే నెంబరులో ఎ.2.74 సెంట్లు భూమి ధర సుమారు రూ.3 కోట్లకు పైగానే పలుకుతుంది. రెవెన్యూ కార్యాలయానికి అతి దగ్గరగా ఉన్న ▶ 3లో

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలిగా డి.రమాదేవి

▶ 4లో

రేషన్‌లో 'కంది' పోయినట్లేనా..?

▶ 5లో

కార్పొరేట్లకు దోచిపెట్టడానికే వక్ఫ్‌బిల్లు సవరణ

▶ 8లో

పంటలకు గిట్టుబాటు ధర ఏదీ..?

- మినుములు, పెసల అమ్మకానికి తంటాలు
- దళారీలకే విక్రయాలు
- కొనుగోలు కేంద్రాలు, మద్దతు ధర లేక పాట్లు

కల్లంలో ఆరబెట్టిన మిరప కాయలు

పజాశక్తి-పెద్దదోర్నాల

రైతులు సాగు చేసిన పంటలకు గిట్టుబాటు ధర లేక దళారి అడిగిన కాడికే తెగ నమ్ముకోవాల్సిన పరిస్థితి నెలకొంది. దీంతో రైతులు ఆర్థికంగా నష్టపోయి అప్పులపాలవుతున్నారు. మిర్చి పంటను సాగు చేసి లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి పంటను కంటికి రెప్పలా కాపాడుకుంటే క్వింటా ధర ప్రస్తుతం రూ.10 వేలు లోపే పలుకుతుండడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. అరకొరగా పండిన కందులు ధర క్వింటా రూ.ఆరు వేలు కూడా లేకపోవడంతో అల్లాడుతున్నారు. పండించిన పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించడం లేదు. అదే సమయంలో కొనుగోలు కేంద్రాలు లేవు. దీంతో రైతులు దళారీలనే ఆశ్రయించాల్సి వస్తుంది. ఇదే అదనుగా దళారీలు తాము అనుకున్న ధరకే కొనుగోలు చేస్తున్నారు. నచ్చితే రైతులు విక్రయాలు చేయడం లేదంటే వేరే చోటకు విక్రయించుకోవాల్సి వస్తుంది. దళారీలు అంతా సిండికేట్ కావడంతో అపరాల పంటకు మార్కెట్‌లో డిమాండ్ ఉన్నా రైతు విక్రయించుకునేందుకు మాత్రం ఎదురీత తప్పడం లేదు.

మధ్యస్థ ధర..

మార్కెట్‌లో మినుముల ధర క్వింటా రూ.7000 పైగా ఉంది. పెసల ధర క్వింటా రూ.8400 వరకూ పలుకుతోంది. దళారీలు మాత్రం రైతులకు ముందస్తు అడ్వాన్సులు చెల్లించి మార్కెట్‌లో ధర లేదని నమ్మబలికి మినుములు క్వింటా ▶ 3లో

ర్యాలీలో పాల్గొన్న ప్రకాశం జిల్లా నేతలు

సిపిఎం జాతీయ సభల

ర్యాలీలో ప్రకాశం జిల్లా నేతలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

సిపిఎం 24వ జాతీయ మహాసభల సందర్భంగా తమిళనాడు రాష్ట్రంలోని మధురైలో ఆదివారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ప్రకాశం జిల్లాకు చెందిన పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు 'సోషలిజం అజేయం' లాంగ్ లివ్ సిపిఎం అంటూ నినాదాలు చేస్తూ వేదిక వద్దకు ప్రదర్శనగా చేరుకున్నారు. ప్రజాశక్తి పూర్వసంపాదకులు ఎస్.వెంకట్రావు, ప్రజానాట్య మండలి నాయకులు దేవేంద్ర, మహిళా సంఘం నేత గిరిజ నాయకత్వంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎవి.పుల్లారావు, దామా శ్రీనివాసరావు, ప్రజాశక్తి జనరల్ మేనేజర్ ఎంఎల్‌వి. ప్రసాదరావు,బ్యూరో ఇన్‌ఛార్జి ఎస్‌వి. బ్రాహ్మం, సిపిఎం నాయకులు అబ్బూరి లక్ష్మీనారాయణ, బత్తుల మునలారెడ్డి, కామని సుబ్బారావు, జి.అంజిరెడ్డి, బత్తినీడి తిరుపతిస్వామి, వేమూరి సుబ్బారావు, రమణమ్మ, రంగమ్మ, వరమ్మ, జయమ్మ పాల్గొన్నారు.

ఘనంగా బూచేపల్లి పుట్టినరోజు వేడుకలు

బూచేపల్లిని సత్కరిస్తున్న వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-చీమకుర్తి

దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఆదివారం స్థానిక బూచేపల్లి నివాసం, బూచేపల్లి కమలాకర్ రెడ్డి పార్కుల్లో జరిగిన పుట్టినరోజు వేడుకల్లో పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి నందినిలతో కలిసి బూచేపల్లి కమలాకర్ రెడ్డి పార్కులో దివంగత మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి స్మృతి పదానికి పూలమాలవేసి నివాళులర్పించారు. స్థానిక ఎస్‌కేఆర్ బధిరుల పాఠశాల విద్యార్థులకు అన్నదానం చేశారు. పండ్లు పంపిణీ చేశారు. మాజీ మంత్రి మెరుగు నాగార్జున, మాజీ ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు, జడ్పిటిసి వేమా శ్రీనివాసరావు, ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, మండల వైసీపీ అధ్యక్షుడు పమిడి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, దుంప చెంచిరెడ్డి, కౌన్సిలర్లు తప్పెట బాబురావు, భీమన వెంకట్రావు, మున్సిపల్ చైర్ పర్సన్ గోపురం రాజ్యలక్ష్మి, సిహెచ్ మస్తాన్‌రెడ్డి, కూడల మాలకొండయ్య, మనం శ్రీధర్ బాబు, డాక్టర్ బి జవహర్ లు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.

'నాదెండ్ల' జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ జన్మదిన వేడుకలను దోర్నాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శివసదనంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి దోర్నాల ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మల్లి, కమ్మ వెంకటేశ్వర్లు, చిన్న పండు, సురేష్, ఫణి, భాస్కర్, గిరితో పాటు పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న నాయకులు

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No:1167/2023
IN
I. A. No:1168/2023
IN
I. A. No:1169/2023
IN
O. S. No:138/2008

Between:
అద్దంకి తిరుపాల్ (డైడ్)LRS అద్దంకి ఎలీషా వగైరాలు ...పిటిషనర్లు / ప్రపోజడ్ వాదులు 2 to 7
Vs
అరిగేల సుబ్బులు వగైరాలు
.... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

నోటీసు

To
1.దాసరి మీరమ్మ W/o నాగేశ్వరరావు,
తాళ్లూరు గ్రామం,పోస్టు, మండలం, ప్రకాశం జిల్లా.
దర్శి (డిఎంసి)
(3వ రెస్పాండెంట్)

పైనంబరు దావాలో చనిపోయిన వాది అద్దంకి తిరుపాల్ గారికి పిటిషనర్లు 2 to 7లను వారసులు గాను / ప్రపోజడ్ వాదులు 2 to 7లుగా చేర్చమని కోరుచూ I.A.No:1169/2023 నంబరున ఆర్డర్ 22 రూల్ 3 సిపిసి ప్రకారం దాఖలు చేయబడిన ఈ నెంబర్ పిటిషనులోను, అటులనే I.A.No: 1168/2023 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సిపిసి ప్రకారం చనిపోయిన వాదికి వారసులను ఈ దావాలో చేర్చుటకు జరిగిన ఆలస్యమునకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్‌ను సెట్-ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేసిన ఈ పిటిషను లోను, మరియు I.A.No:1167/2023 నంబరున సెక్షన్5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్- ఆర్డర్‌ను సెట్-ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయ వలసిన పిటీషను గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ పిటిషనర్లు దాఖలు చేసిన ఈ నెంబరు పిటిషన్ లోను 3వ రెస్పాండెంట్ / 3వ ప్రతివాదిగా చూపబడిన మీరు ఈ విషయమై మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయు చున్నందున ఈ పేపరుప్రకటన ద్వారా నోటీసులు మీకు జారీ చేయవలసిందిగా శ్రీకోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములో ఉన్న యెడల 16-04-2025వ తేది ఉదయం 10.30ని.లకు వాయిదా వేసి యున్నందున పైకోర్టు వారి యెదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీఆక్షేపణలు తెలుపువలెను. లేనియెడల మీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి — **ఇట్లు**
తేది :06-04-2025 — **పంచాగ్నుల రమేష్**
పిటిషనర్లు/ వాదుల తరుపు అడ్వకేట్
అద్దంకి-బాపట్ల జిల్లా
సెల్ నెం : **9948788290**

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

I.A. No: 1167/2023
IN
I. A. No: 1168/2023
IN
I. A. No: 1169/2023
IN
O.S. No: 138/2008

Between:
అద్దంకి తిరుపాల్ (డైడ్)LRS అద్దంకి ఎలీషా వగైరాలు...పిటిషనర్లు / ప్రపోజడ్ వాదులు 2 to7
Vs
అరిగేల సుబ్బులు వగైరాలు
... రెస్పాండెంట్లు/ ప్రతివాదులు

నోటీసు

To
1.కన్నెకంటి శారమ్మ W/o రాజు
R/o వంకాయలపాడు గ్రామం,పోస్టు,
ఇంకొల్లు మండలం, బాపట్ల జిల్లా.
పర్చూరు (డిఎంసి)
(2వ రెస్పాండెంట్)

పై నంబరు దావాలో చనిపోయిన వాది అద్దంకి తిరుపాల్ గారికి పిటిషనర్లు 2 to 7 లను వారసులుగాను / ప్రపోజడ్ వాదులు 2 to 7 లు గా చేర్చమని కోరుచూ I.A.No: 1169/2023 నంబరున ఆర్డర్ 22 రూల్ 3 సిపిసి ప్రకారం దాఖలు చేయబడిన ఈ నెంబర్ పిటిషను లోను, అటులనే I. A.No: 1168/2023 నంబరున ఆర్డర్ 22 రూల్ 9 సిపిసి ప్రకారం చనిపోయిన వాదికి వారసులను ఈ దావాలో చేర్చుటకు జరిగిన ఆలస్యమునకు సంబంధించి ఎబెట్ మెంట్ ఆర్డర్‌ను సెట్ - ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేసిన ఈ పిటిషను లోను, మరియు I.A.No: 1167/2023 నంబరున సెక్షన్ 5 లిమిటేషన్ యాక్ట్ ప్రకారం ఎబెట్ మెంట్-ఆర్డర్ నుసెట్-ఎసైడ్ చేయమని కోరుచూ దాఖలు చేయవలసిన పిటీషను గురించి జరిగిన ఆలస్యమును కండోన్ చేయమని కోరుచూ పిటిషనర్లు దాఖలు చేసిన ఈ నెంబరు పిటిషన్ లోను 2వ రెస్పాండెంట్ / 2వ ప్రతివాదిగా చూపబడిన మీరు ఈ విషయమై మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిన ప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరుప్రకటన ద్వారా నోటీసులు మీకు జారీ చేయవలసిందిగా శ్రీకోర్టువారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములో ఉన్న యెడల 16.4.2025 వ తేది ఉదయం 10.30ని.లకు వాయిదా వేసి యున్నందున పై కోర్టు వారి యెదుట స్వయముగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపువలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి — **ఇట్లు**
తేది :06-04-2025 — **పంచాగ్నుల రమేష్**
పిటిషనర్లు/ వాదుల తరుపు అడ్వకేట్
అద్దంకి-బాపట్ల జిల్లా
సెల్ నెం : **9948788290**

దావా సమను

మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్డి వారి కోర్టులో

O.S.No :141/2024

Between:
దగ్గుబాటి సుధాకర్‌బాబు ......వాది
Vs
పచ్చ అరుణ వగైరాలు .... ప్రతివాదులు

To
1.పచ్చ దిలీప్‌కుమార్ తండ్రి లేటు వెంకటనారాయణ, R/o 7వ వార్డు, నాగరాజుపల్లిరోడ్డు, మార్టూరు గ్రామం, పోస్టు, మండలం, బాపట్ల జిల్లా.
(2వ ప్రతివాది,)

పైనంబరు దావాను వాది దావా పరిహారములు పొందు నిమిత్తం దాఖలు చేసి యున్నారు.సదరు దావాలో 2వ ప్రతివాది అయిన మీరు ఇందును గూర్చి మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినప్పటికీ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పత్రికా ప్రకటన ద్వారా దావా సమనులు జారీ చేయవలసినదిగా శ్రీకోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్న యెడల10-04-2025వ తేది ఉదయం 10.30ని.లకు పైకోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, వకీల్ ద్వారా గానీ హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి — **ఇట్లు**
తేది: 06-04-2025 — **పంచాగ్నుల రమేష్**
వాది తరుపు అడ్వకేట్, అద్దంకి,
బాపట్ల జిల్లా.
సెల్‌నెం : **9948788290**

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. 559/2024

బొందిలి కౌసల్య బాయి .... ప్లయింటిఫ్
వర్సెస్
బొందిలి అంజలి బాయి
(చనిపోయినందున ఇతరులు) .....డిఫెండెంట్స్

టు,
డి-4),
బొందిలి విజయ్ కుమార్ సింగ్, తండ్రి: లేట్ కాశిరాంసింగ్, హెూంగార్డు నెం: 1989,
సెల్: 9177614767,
డి-6),
బొందిలి ఝాన్సీ బాయి, భర్త: బ్రహ్మం, తండ్రి: లేట్ రామకృష్ణ సింగ్, పై ఇద్దరిదీ డోర్ నెం: 6-217, వడ్డె బజారు, రామాలయం గుడి వెనుక, మార్కాపురం-523316.

పై నెంబరు వాది, దావా పరిహారం నిమిత్తం, దావా దాఖలు చేసియుండి, ఎన్ని పర్యాయములు సమనులు పంపిననూ మీకు చేరనందున, కోర్టు వారు పత్రికా ముఖంగా తెలియపరచమని ఆర్డర్ చేసియున్నారు. కావున మీరు హాజరు అగుటకు నోటీసు నిమిత్తం 08-04-2025 వ తేదీన వాయిదా కలదు. సదరు తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు కానీ, మీ తరపు వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీపరోక్షమందు విమర్శచేసి తీర్మానించ బడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

సయ్యద్ జావీద్ అన్వర్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: **9440211015.**

మహారాజశ్రీ దర్శి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెంబర్:7/2024

మాడమంచి సుబ్బులు మరియు ఇతరులు .. వాది
వర్సెస్
మాడమంచి మహా లక్ష్మమ్మ మరియు ఇతరులు
... ప్రతివాదులు

To,
D6) ఏనుగంటి కోటేశ్వరమ్మ, భర్త రమేష్,
వయసు 31సం, హిందూ, గృహిణి,
నివాసం: రావినూతల గ్రామం,
కొరిశపాడు మండలం, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబర్ దావా తేదీ :11-04-2025దిన మీనోటీసు కొరకు వాయిదా ఉన్నది. కావున పై నెంబరు దావా యందు మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న యడల తే:11-04-2025దిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేక లాయర్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని మీకు తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తరువుల మేరకు //

వాయిదా తేదీ : 11-04-2025

ఇట్లు
ఎస్.ఎం. బాషా,
వాది తరుపు అడ్వకేట్,
పొదిలి/దర్శి, ప్రకాశం జిల్లా.
సెల్ : **9949435269.**

మహారాజశ్రీ అద్దంకి సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

I.P.NO : 4/2024

Between
యడ్లపల్లి సుబ్బారావు ...పిటిషనరు
Vs
ముప్పాళ్ల శ్రీనివాసరావు మరియొకరు..రెస్పాండెంట్లు

నోటీసు

1.ముప్పాళ్ల శ్రీనివాసరావు S/o ఆంజనేయులు
R/o Door No 2-1-11/A
నాగరాజుపల్లి గ్రామం పోస్టు
మార్టూరు మండలం, బాపట్ల జిల్లా (అద్దంకిDMC)
(1వ రెస్పాండెంట్)
2.పంగా వెంక టేశ్వర్లు 50 లేట్ రామయ్య
R/o Door No: 1-119 నాగరాజుపల్లి గ్రామం పోస్టు మార్టూరు మండటం. బాపట్ల జిల్లా
(అద్దంకిDMC) **(2వ రెస్పాండెంట్)**

పై నెంబరు IPలో పిటీషనరు (1వరెస్పాండెంటును ఇన్‌సాల్వేంట్‌గా డిక్లేర్‌చేసి, 1వరెస్పాండెంట్ నుండి మీలో 2వరెస్పాండెంటు పొందిన రిజిష్టరు విక్రమపత్రం డాక్యుమెంట్ నెంబరు 17210/2023 పిటీషన్ షెడ్యులకు సంబంధించిన డాక్యుమెంట్ చట్టపరంగా చెల్లనేరని పత్రముగా విచారణ మీద తీర్మానించి రద్దుపరచి సదరు ఆస్థిని అఫీషియల్ రిసీవర్ గారికి స్వాధీనపర్చి అమ్మ వచ్చిన సొత్తుతో పిటీషనరు బాకీ మరిము 1వ రెస్పాండెంటు తాలుకు ఇతర బాకీలు తీర్చుటకు వినియోగించవల సినదిగా కోరుచూ దాఖలు చేసిన పిటీషనులో ఈ విషయమై మీకు కోర్టుద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకోనక కాలయాపన చేయ చున్నందున ఈపత్రిక ప్రకటనద్వారా మీకు నోటీసులు జారీ చేయవలసినదిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందు నిమిత్తమై మీకు ఏమైనా అభ్యంతరములు ఉన్నయెడల 9-4-2025 తేది ఉదయం 10.30 ని.లకు వాయిదావేసి యున్నందున పైకోర్టువారి ఎదుట స్వయంగా గాని, వకీలు ద్వారాగాని హాజరై మీఆక్షేపణలు తెలుప వలయును. లేని యొడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని ఇందుమాలముగా మీకు తెలియజేయడ మైనది.

// శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

అద్దంకి — **ఇట్లు**
తేది :06-04-2025 — **పంచాగ్నుల రమేష్**
పిటిషనర్ తరుపు అడ్వకేట్
అద్దంకి-బాపట్ల జిల్లా
సెల్ నెం: **9948788290**

మహారాజశ్రీ గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No: 217/2018

పసుపుల సావిత్రి .. వాది
వర్సస్
పసుపుల రామ లక్ష్మమ్మ మరియు ముగ్గురు
..ప్రతివాదులు

టు,
ప్రతివాదుల చిరునామా
2వ ప్రతివాది) యాసం కల్యాణి
భర్త వెంకట రమణ ,
వయసు సుమారు 25 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, రౌతుపల్లె గ్రామం, కొమరోలు పోస్టు, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా.
ప్రస్తుత నివాసం: ఇంటి నెం. 6-1-109/16/2బి, బాంక్ కాలనీ, సిద్దార్థ పాటశాల, మహబూబాబాద్, వరంగల్ జిల్లా, తెలంగాణా రాష్ట్రం.
3వ ప్రతివాది) పసుపుల భులక్ష్మి తండ్రి లేట్ మద్దులేటి భర్త చెన్నకేశవులు, వయసు సుమారు 23 సంవత్సరాలు, హిందూ, వ్యవసాయం, రౌతుపల్లె గ్రామం, కొమరోలు పోస్టు, కొమరోలు మండలం, ప్రకాశం జిల్లా. ప్రస్తుతం బోయరేవుల గ్రామం, వెలుగోడు పోస్టు మరియు మండలం, కర్నూల్ జిల్లా.

పై నెంబరు దావాలో వాది దావా ప్లైంటు పరిహారం రాగోరి మీపై గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో దావా దాఖలు చేసినందున, సదరు దావాలో మీరు పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపుటకు వాయిదా 16వ తేదీ ఏప్రిల్ నెల 2025 సం: లో ఉన్నది. మీరు ఆ వాయిదా రోజు ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేదా మీ వకీలు గారి ద్వారా గాని పై కోర్టుకు హాజరై మీ ఆక్షేపణలుంటే తెలుపుకునేది, లేనిచో మీ పరోక్షమునందు దావా విమర్శించి తీర్మానించబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

గిద్దలూరు
తేదీ : 06-04-2025 — **ఇట్లు**
శ్రీ షేక్ యాసిన్‌బాషా,
వాది తరుపు అడ్వకేట్,
గిద్దలూరు, ప్రకాశం జిల్లా.
సెల్ నెం. **9346513649**

మహారాజశ్రీ
మార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ. 1312/2024
ఇన్
ఓ.ఎస్. 559/2024

బొందిలి కౌసల్య బాయి........ పిటీషనర్/ప్లయింటిఫ్
వర్సెస్
బొందిలి అంజలి బాయి (చనిపోయినందున ఇతరులు) .... రెస్పాండెంట్స్/డిఫెండెంట్స్

టు,
ఆర్-4)
బొందిలి విజయ్ కుమార్ సింగ్, తండ్రి: లేట్ కాశిరాంసింగ్ హెూంగార్డు నెం: 1989,
సెల్: 9177614767,
ఆర్-6)
బొందిలి ఝాన్సీ బాయి, భర్త: బ్రహ్మం, తండ్రి: లేట్ రామకృష్ణ సింగ్, పై ఇద్దరిదీ డోర్ నెం: 6-217, వడ్డె బజారు, రామాలయం గుడి వెనుక, మార్కాపురం-523316.

పై నెంబరు పిటీషనర్, పిటీషన్ పరిహారం నిమిత్తం, పిటీషన్ దాఖలు చేసియుండి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీకు చేరనందున, కోర్టు వారు పత్రికా ముఖంగా తెలియపరచమని ఆర్డర్ చేసియున్నారు. కావున మీరు హాజరు అగుటకు నోటీసు నిమిత్తం 08-04-2025 వ తేదీన వాయిదా కలదు. సదరు తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు కానీ, మీ తరపు వకీలు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విమర్శచేసి తీర్మానించబడునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వులతో //

సయ్యద్ జావీద్ అన్వర్
అడ్వకేట్, మార్కాపురం
సెల్: **9440211015.**

బెల్ట్ షాపు @ రూ.1.60 లక్షలు

- దానవయపేటలో బహిరంగ వేలం
- స్కూల్ పక్కనే దుకాణం ఏర్పాటు
- ఈ పాటికే అడవి పంచాయతీలో ఐదు బెల్ట్ షాపులు ఏర్పాటు
- పట్టించుకోని ఎక్సైజ్ శాఖ అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల

బెల్టు షాపులపై ఉక్కు పాదం మోపుతాం.. బెల్టు షాపులు నిర్వహిస్తే బెల్ట్ తీస్తామంటూ ఎక్సైజ్ శాఖ, పోలీసు అధికారులు పదే పదే చెబుతున్నారు. అయితే వారి మాటలు నీటిమీద రాతలుగా మారుతున్నాయి. బెల్టు షాపులను పూర్తిస్థాయిలో అరికట్టడంలో అధికారుల లోపం కనిపిస్తోంది. దీంతో పంచాయతీలు, చిన్నచిన్న గ్రామాలల్లో బెల్ట్ షాపులు ఇళ్ల మధ్యనే విచ్చలవిడిగా వెలుస్తున్నాయి. రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. దీంతో ప్రజలు మద్యం మత్తులో జోగుతున్నారు.

బాపట్ల మండలం పాండురంగాపురానికి చెందిన ఓవ్యక్తి పలు గ్రామాల్లో పైరవీలు చేస్తూ మద్యం వ్యాపారుల పక్షంగా గ్రామాల పెద్దలను కలసి కమీషన్ ఇచ్చే ఒప్పందంతో గ్రామాల్లో బహిరంగంగానే బెల్టు షాపులు నిర్వహించు కొనేందుకు వేలం పాట నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో బాపట్ల మండలం, అడవి గ్రామ పంచాయతీ పరిధిలో ఈ పాటికే ఐదు మద్యం బెల్టు షాపులు ఏర్పాటు చేశారు. తాజాగా దానవయపేటలో బెల్టు షాపు ఏర్పాటు చేసుకొనేందుకు ఇటీవల వేలం పాట నిర్వహించారు. అదే గ్రామానికి చెంది ఓ వ్యక్తి రూ.1.60 లక్షలకు బెల్టుషాపును వేలంలో దక్కించుకున్నారు. బెల్ట్‌షాపులకు బాపట్ల నుంచి మద్యం సరఫరా చేస్తున్నారు. స్కూల్స్, దేవాలయాల సమీపంలో మద్యం దుకాణం దుకాలు ఏర్పాటు చేయరాదని నిబంధనలు ఉన్నాయి. అయినప్పటికీ దానవయపేట గ్రామంలో నాలుగు రోడ్ల సెంటర్ లో బెల్టు షాపును ఏర్పాటు చేశారు. ఈ దుకాణానికి సమీపంలో జాన్ డేవిడ్ స్కూలు,ఎంఎంజి స్కూలు ఉంది.మందు బాబుల కారణంగా తమ పిల్లలను పాఠశాలకు పంపించాలంటే తల్లిదండ్రులు భయపడుతున్నారు. అడవి పల్లెపాలెం, గాదె వెంకటరెడ్డి కాలనీ, కపానగర్,వంటి చిన్నచిన్న గ్రామాల్లో సుమారు 6 బెల్టు షాపులు వెలిసాయి. ఒక్కో బెల్టు షాపును సుమారు రూ.1లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకూ వేలంలో పాడుకున్నారు. అవి తీర ప్రాంత గ్రామాలు కావడంతో అక్కడి ప్రజల మత్స్యకార వత్తిని చేస్తూ జీవనం సాగిస్తుంటారు. వచ్చిన డబ్బులు గ్రామంలో బెల్ట్ దుకాణాలు అందుబాటులో ఉండటంతో మద్యానికే ఖర్చు చేస్తున్నట్లు మహిళలు వాపోతున్నారు. కుటుంబ పోషణ కూడా ఇబ్బందికరంగా ఉందని వారు చెబుతున్నారు. బెల్ట్ షాపు నిర్వాహకులు క్వార్టర్ బాటిల్‌పై రూ.30, హాఫ్ బాటిళ్లపై రూ. 60, ఫుల్ బాటిల్‌పై రూ. 120, బీర్ బాటిల్‌పై రూ.40 అదనంగా వసూలు చేస్తున్నట్లు సమాచారం. ఇంత జరుగుతన్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మహిళలు కలెక్టర్‌ను కలిసి మద్యం బెల్టు దుకాణాలపై ఫిర్యాదు చేసే ఆలోచనలో ఉన్నట్లు సమాచారం.ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి మద్యం బెల్టు దుకాణాలు నిర్వహించకుండా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

దానవయపేటలో నిర్వహిస్తున్న బెల్టు షాపు

రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డు

ప్రభుత్వ భూముల్లో 'రియల్' వ్యాపారం

(మొదటిపేజీ తరువాయి)

ఈ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం నిర్వహిస్తుంటే రెవెన్యూ అధికారులకు పట్టీపట్టనట్లుగా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. 659 సర్వేనెంబర్‌లో భూమి అంతాప్రభుత్వ భూమిని ఆ ప్రాంతవాసులు చెబుతున్నారు. అధికారులు మాత్రం ఆ సర్వే నంబరు వేరు, ఈ సర్వే నంబర్ వేరు అంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వైసిపి, టిడిపి నాయకులు ఎవరూ అధికారంలో ఉంటే వారు కోట్ల రూపాయలు విలువచేసే ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకునే విధం ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాకు అధికారులు ఎలా అనుమతులు ఇచ్చారని ప్రజలు ప్రశ్నించారు. అనుమలు ఇవ్వక పోతే నిర్మాణాలు ఎలా జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ వాటిని అన్యాక్రాంతం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంత ప్రజలు కోరారు. అక్రమ కట్టాడాల గురించి సమాచారం అందుకుంటున్న తహశీల్దారు టి. రవి, ఆర్ఐ ప్రసాద్, విఆర్ఒ వెంకటాద్రి ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ జరుగుతున్న కట్టడాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారి వద్ద ఉన్న రికార్డులను పరిశీలించారు. అధికారులు అక్కడికి వెళ్లిన సమయంలో అక్కడ పనులు నిర్వహిస్తున్నప్పటికీ పట్టించుకోకుండా తమకు పట్టదు అన్నట్టుగా వెళ్లిపోయారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి భవనాలు కడుతుంటే నిలుపుదల చేయకుండా రెవెన్యూ అధికారులు వచ్చి చూసి వెళ్ళటం వెనక అతర్యం ఏమిటని ఆ ప్రాంత ప్రజలు చర్చించుకుంటున్నారు. రెవెన్యూ అధికారులు ఆ భూములు ప్రభుత్వానివా లేక ప్రైవేటు భూములా అని తేల్చాలని ప్రజలు కోరుతున్నారు. భూములు ఎవరివనే విషయం తెలియక వైసీపీ, టీడీపీ నాయకులు మాటలు నమ్మి కొనుగోలు చేసి నష్టపోతున్నట్లు ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్లు పూర్తిగా పరిశీలించి ప్రభుత్వ భూమి ఏది, పట్టా భూమి ఏది అనే విషయాన్ని తేల్చాలని ప్రజలు కోరుతున్నారు.

పంటలకు గిట్టుబాటు ధర ఏదీ..?

(మొదటిపేజీ తరువాయి)

రూ.6500, పెసలు రూ.7300 నుంచి రూ.7400 మధ్య కొనుగోలు చేస్తున్నారు. దీంతో రైతులకు చేతికందివచ్చే ఆదాయం తగ్గుతుంది. ఎకరా సాగులో రైతులకు ఈ ఏడాది 2 నుంచి 4 క్వింటాళ్ల మధ్య అపరాల పంటల దిగుబడి వచ్చింది. వీటి ధర గతేడాదితో పోల్చుకుంటే క్వింటా వద్ద రూ.500 కనీసం తగ్గుదల ఉండడంతో ఆశించిన ఆదాయం రైతులకు కనిపించడం లేదు. వీటికి తోడు పండించిన పంటను విక్రయించేందుకు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు లేకపోవడం, దళారీలు సిండికేట్‌గా ఏర్పడి రైతుకు గిట్టుబాటయ్యే ధర చెల్లించకపోవడంతో అవస్థలు తప్పడం లేదు.

తప్పని పెట్టుబడి..

ఈ ఏడాది రబీలో రైతులు పలు రకాల అపరాల పంటలు సాగు చేశారు. పెట్టు బడులు సైతం బాగానే పెట్టారు. విత్తనాలను గత ప్రభుత్వం రాయితీపై ఇచ్చింది. కూటమి ప్రభుత్వం పూర్తిగా పంపిణీ చేయలేదు. పంట మార్పిడి విధానంతో పాటు దిగుబడి బాగుంటుందని రైతులు సొంతంగా విత్తనాలు కొనుగోలు చేసి మినప, పెసర సాగుచేశారు. దళారీలు సిండికేట్‌గా మారి ధరలు నియంత్రిస్తున్నారు. ఈ విషయంపై మండల వ్యవసాయ శాఖాధికారి జవహర్‌లాల్ నాయక్‌ను ప్రస్తావించగా అపరాల పంటలకు ఈ ప్రాంతంలో మద్దతు ధర లేదని, రైతులు వ్యాపారుల ద్వారా ఆదాయ మార్గాలు చూసుకోవాలని సూచించారు.

దళారీలే కొంటున్నారు

వడ్డెల్లి రాజయ్య, రైతు, చిన్నగుడిపాడు

మినుములను దళారీలే కొన్నారు. ఫిబ్రవరి మొదటి వారంలో విపరీతంగా మినుములకు ధర వచ్చింది. క్వింటా రూ.7 వేలకు పైగా కొనుగోలు చేశారు. ఇప్పుడు ఒక్కసారిగా ముఖం చాటేస్తున్నారు. రూ.6500 మించి కొనుగోలు చేయడం లేదు. ఇతర ప్రాంతాలకు విక్రయిస్తే డబ్బులు ముడతాయో లేదో భయమేస్తోంది. అందుకే తక్కువ ధరకే మినుములు అమ్మేస్తున్నాం.

ధర పడిపోయింది

గోగుల వెంకట సుబ్బయ్య, రైతు, చిన్నగుడిపాడు

పెసర పంటకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. దళారీలు కొనుగోలు చేయడంలో మోసం చేస్తున్నారు. విజయవాడ, గుంటూరు వంటి ప్రాంతాల్లోని వ్యాపారులకు పెద్ద ఎత్తున విక్రయిస్తే కొనుగోలు చేస్తారు. ఒక రైతుకు మూడు నాలుగు క్వింటాళ్లకు మించి ఎక్కువ పంట దిగుబడి లేదు. దూర ప్రాంతాల్లోని వ్యాపారులను నమ్మలేక, దగ్గర్లోని దళారీలకే పెసలు విక్రయిస్తున్నాం. ధర ఆశించినంతగా లేదు.

మిర్చి సాగు చేసి నష్టపోయా..

గంటా శేఖర్‌రెడ్డి, రైతు, ఐనముక్కల

గత ఏడాది మిరప క్వింటా ధర రూ.19 వేలకు పైగా పలికింది. దీంతో ధర బాగుంటని ఈ ఏడాది మిరప పంటను సాగు చేశాను. తెగుళ్ల నుంచి తోటను కాపాడుకునేందుకు భారీగా ఖర్చు చేశాను. ఎకరాకు రూ.లక్షన్నర పెట్టుబడి అయింది. తీరా దిగుబడి తగ్గిపోయింది. ప్రస్తుతం క్వింటా రూ.10 వేలు లోపే కొనుగోలు చేస్తున్నారు. పెట్టుబడి తీరే మార్గం లేదు. మిరప పంట సాగు చేసి నష్టపోయా.

గుప్త నిధుల కోసం తవ్వకాలు

ప్రజాశక్తి-పెద్ద దోర్నాల

పురాతన ఆలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు చేపట్టిన సంఘటన మండలంలోని పెద్ద బొమ్మలాపురం గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామంలోని శ్రీ గండి వీరభద్ర స్వామి ఉట్ల స్తంభాలు సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు రహస్యంగా తవ్వకాలు చేపట్టారు. గుప్త నిధుల కోసమే ఈ తవ్వకాలు జరిపి ఉంటారని స్థానికులు అనుమానిస్తున్నారు. పురాతన చరిత్ర కలిగిన ఈ ఆలయం పట్ల గ్రామస్థులకున్న గౌరవాన్ని, భక్తిని పరిగణనలోకి తీసుకోకుండా కొందరు దుర్మార్గులు ఇలా దాడికి దిగడం తీవ్ర ఆవేదనకు గురిచేసింది. గ్రామస్థులు మేలుకుని ఆదివారం ఉదయం ఈ తవ్వకాలను గుర్తించి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. ఆలయం పరిసరాల్లో ఈ తరహా ఘటనలు జరగడం తొలిసారి కావడం, అలాగే ఆలయ ప్రాంగణంలో తవ్వకాలు జరగడం గ్రామంలో భయాందోళనకు తావిస్తోంది. సంబంధిత శాఖలు, పోలీసు అధికారులు స్పందించాలని గ్రామస్థులు కోరుతున్నారు. విశిష్టత కలిగిన స్థలంలో ఈ తరహా ఘాతుక చర్యలు పునరావతం కాకుండా చర్యలు తీసుకోవాలని, వెంటనే పూర్తి స్థాయి దర్యాప్తు జరిపించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

నిధుల కోసం తవ్విన గుంత

రోడ్డు ప్రమాదంలో తల్లీ కొడుకు మృతి

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల పట్టణ శివారులో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లీ కుమారులు మృతి చెందాడు. గులాం హుస్సేన్ తోటకు చెందిన పేర్ల శివయ్య తన తల్లితో కలిసి బైక్‌పై వస్తుండగా చీరాల వైపు వెళుతున్న ట్రాక్టర్ ఢీకొట్టింది. దీంతో శివయ్య (45) మృతి చెందారు. అదే వాహనంపై ప్రయాణిస్తున్న తల్లి చిట్టెమ్మకు తీవ్ర గాయాలు కాగా ఏరియా వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ చిట్టెమ్మ కూడా మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. పేర్ల శివయ్య బాపట్ల పట్టణంలో టిటిడి కళ్యాణ మండపం వద్ద కొబ్బరిబండాల వ్యాపారం చేస్తుంటాడు. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతుడు శివయ్య

ధ్వంసమైన ఆటో

కారును ఢీకొని ఆటో బోల్తా

నలుగురు మహిళా కూలీలకు గాయాలు

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని కొమ్మాలపాడు గ్రామ సమీపంలో అద్దంకి-నార్కెట్ పల్లి రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. అందిన వివరాల ప్రకారం.. బల్లికురవ మండలం కూకట్లపల్లి గ్రామానికి చెందిన మహిళలు ఆటోలో కొమ్మాలపాడు పరిసర ప్రాంతాలలో మిరపకాయల కోతలకు కూలీ పనులు నిమిత్తం వెళ్లారు. మధ్యాహ్న సమయంలో కూలి పనులు ముగించుకుని తిరుగు ప్రయాణంలో ఆటోలో వెళుతుండగా రహదారిపై ముందు వెలుతున్న కారును ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడింది. దీంతో ఆటోలో ఉన్న బి.సుశీల, వి.బుల్లెమ్మ, వి.వంలక్ష్మి, వి.సుబ్బాయమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను టోల్‌ప్లాజా అంబులెన్స్ ద్వారా నరసరావుపేట గజ్జల బ్రహ్మారెడ్డి హాస్పటల్‌కు చేర్చారు. ప్రమాద సమయంలో ఆటోలో 12 మంది మహిళా కూలీలు ప్రయాణిస్తున్నట్లు సమాచారం.

బస్సులో పోగొట్టుకున్న బ్యాగ్ అందజేత

ప్రజాశక్తి-ఇంకొల్లు

ప్రయాణికుడు పోగొట్టుకున్న బ్యాగును ఇంకొల్లు ఆర్.టి.సి కంట్రోలర్ షేక్ బాబు అందజేశాడు. గిద్దలూరుకు చెందిన పంచాయతీ గుమస్తా జితేంద్రరెడ్డి పని నిమిత్తం ఒంగోలు నుంచి ఇంకొల్లుకు బస్సులో ఆదివారం వచ్చాడు. బస్సులో బ్యాగు మర్చిపోయి దిగిపోయాడు. దిగిన తర్వాత బ్యాగు చూసుకుంటే బ్యాగు బస్సులోనే ఉండిపోయింది. బస్సు ఒంగోలు బయలుదేరి వెళ్ళి పోయింది. దీంతో జరిగిన విషయాన్ని ఇంకొల్లు కంట్రోలర్ బాబుకు వివరించాడు. దీంతో కంట్రోలర్ బస్సు డ్రైవర్‌కు సమాచారం అందించి బ్యాగును బస్సులో ఇంకొల్లుకు తెప్పించి జితేంద్రరెడ్డికి అందజేశాడు.

బ్యాగు అందజేస్తున్న కంట్రోలర్ బాబు

జూదరులు అరెస్టు

రూ.1.80 లక్షల నగదు స్వాధీనం

ప్రజాశక్తి-కారంచేడు

మండలంలోని కుంకలమర్రు గ్రామ పంట పొలాల్లో పేకాట ఆడుతున్న 19 మందిని ఆదివారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో కారంచేడు, చిన్నగంజాం, ఇంకొల్లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. 19 మందిని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.1.80 లక్షలు నగదు స్వాధీనం చేసుకున్నారు. గ్రామంలో పేకాట ఆడుతున్నట్లుగా వచ్చిన సమాచారంతో ఇంకొల్లు సీఐ వైవి రమణయ్య ఆధ్వర్యంలో కారంచేడు ఎస్ఐ వెంకట్రావు, చిన్నగంజాం ఎస్ఐ రమేష్, ఇంకోలు ఎస్ఐ సురేష్ తన సిబ్బందితో పేకాట ఆడుతున్న ప్రాంతాన్ని ప్రాంతంలో దాడి చేశారు.

చలివేంద్రంలో నీళ్లు అందజేస్తున్న ఎస్ఐ వినోద్ బాబు

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-పంగులూరు

పంగులూరు మండలంలోని ముప్పవరం గ్రామంలో ఉమేష్ చంద్ర ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఆదివారం రేణింగవరం ఎస్సై వినోద్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజువారి బతుకుదెరువు కోసం ఆటోలు నడుపుకునే ఆటో డ్రైవర్లు సామాజిక స్పృహతో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయమని అన్నారు. వేసవికాలంలో ప్రయాణికుల, ప్రజల దాహార్తిని తీర్చేందుకు మంచి ఆశయంతో చలివేంద్రం ఏర్పాటు చేశారని చెప్పారు. గత రెండు సంవత్సరాలుగా చలివేంద్రం నడుపుతున్నారన్నారు. సుమారు మూడు నెలల పాటు ఈ చలివేంద్రం నిర్వహిస్తారని, ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి నిర్వహించే ఈ కార్యక్రమానికి ప్రజలు కూడా వీరికి సహకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గరిమిడి జగన్ మోహన్ రావు, అల్లమనేని బ్రహ్మానంద స్వామి, ఉమేష్ చంద్ర ఆటో యూనియన్ ప్రెసిడెంట్ గుంటుపల్లి శివ, వైస్ ప్రెసిడెంట్ దానియేలు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి-కర్లపాలెం

ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం సంభవించి నిరాశ్రయుడైన రాచూరి సాంబయ్యకు ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసినట్లు ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి తెలిపారు. కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం కాలనీలో నివసిస్తున్న సాంబయ్య పూరిళ్లు అగ్నిప్రమాదంలో పూర్తిగా కాలిపోవడంతో నిరాశ్రయుడయ్యాడు. ఈ మేరకు ఆదివారం సభ్యులు బాధితుడికి ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గోపి మాట్లాడుతూ వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ పూరి గుడిసెలో సాంబయ్య నివసిస్తున్నారని ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో నడిరోడ్డుపై ఉన్నారన్నారు. మా ఆర్గనైజేషన్ సభ్యుల సహాయ సహకారాలతో బాధితుడికి కొంతమేర సహాయం చేశామని రెక్కాడితే కానీ డొక్కాడని ఈ బాధితుడికి మరి కొంతమంది దాతలు ముందుకు వచ్చి సహాయం అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజండ్ల శ్రీనివాసరావు, బత్తుల యజ్ఞ సురేష్, కోశాధికారి జోగి సువర్ణరాజు, సభ్యులు మద్దిబోయిన గోపి, నరాలశెట్టి నాగరాజు యాసం రాజా రమేష్, బీమా కోటేశ్వరరావు, గరిగంటి సుబ్బారావు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ మృతిపై విచారణ జరపాలి

ప్రజాశక్తి-ఇంకొల్లు

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాల్ని నివృత్తి చేయవలసిందిగా కోరుతూ నిరసనగా శాంతియుత ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు మాట్లాడుతూ ప్రవీణ్ ప్రగడాల హత్యపై సమగ్ర విచారణ జరిపించాలన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడుల్ని నిరసిస్తూ, ప్రవీణ ప్రగడాల హత్యపై న్యాయం చేయవలసిందిగా, అలాగే దళితులపై తిరుగుతున్న దాడుల్ని ఖండిస్తూ, ప్రభుత్వం న్యాయం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమం ఇంకొల్లు మండలం పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలిగా రమాదేవి

ప్రజాశక్తి-బాపట్ల

రమాదేవి

సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలుగా రమాదేవి ఎంపికయ్యారు. పీడిత జనాల కోసం నిరంతరం శ్రమిస్తున్న ధూళిపాళ్ల రమాదేవి సమర్థతకు గుర్తింపు లభించింది. కొన్ని దశాబ్దాలుగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో, బాపట్ల ప్రాంతంలో రమాదేవి ప్రజా ఉద్యమాల్లో క్రియాశీలక పాత్ర పోషించారు. రమాదేవికి బాపట్ల జిల్లా సిపిఎం కమిటీ అభినందనలు తెలిపింది. మధురైలో జరుగుతున్న అఖిల భారత సిపిఎం మహాసభల్లో సిపిఎం కేంద్ర కమిటీ సభ్యురాలుగా నియమితులైన రమాదేవి కార్మిక, కర్షక, శ్రామిక, యువజన మహిళల సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సిపిఎం రాష్ట్ర కమిటీ కార్యదర్శి వర్గ సభ్యురాలుగా పనిచేస్తున్నారు. తాజాగా కేంద్ర కమిటీ సభ్యురాలుగా నియమితులయ్యారు. మార్క్సిస్టు పార్టీలోనే కాకుండా అనేక ప్రజా ఉద్యమాల్లో పరిచయం అవసరం లేని పేరు ఆమెది. కొన్ని దశాబ్దాలుగా సిపిఎం పార్టీలో అనేక కీలకమైన నాయకత్వ బాధ్యతలు నిర్వహిస్తూ వస్తున్న రమాదేవి అంచలంచెలుగా సిపిఎంలో ఎదుగుతూ వచ్చారు. మహిళా సమస్యలపై నిరంతరం తన గళాన్ని వినిపిస్తూ ఎన్నో పోరాటాలకు నాయకత్వం వహించారు. ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా రాష్ట్రస్థాయిలో ఎన్నో ఉద్యమాలకు ముందుండి కదం తొక్కారు. రైతు సమస్యలపై పోరాటాల్లో పాల్గొన్నారు. బాపట్ల నల్లమడ దుస్థితిపై ఎన్నో పోరాటాలు చేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించారు. బాపట్ల జిల్లాలోని అనేక గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నారు. సీపీఎం అగ్ర నాయకులు మోటూరు హనుమంతరావు, లావు బాలగంగాధరరావు, కొరటాల సత్యనారాయణ కేంద్ర కమిటీ సభ్యులుగా పనిచేసిన తర్వాత ఈ జిల్లా నుండి కేంద్ర కమిటీకి ఎంపికైన తొలి మహిళగా రమాదేవి ఖ్యాతి గడించారు. ఆమె నియామకం పట్ల సిపిఎం జిల్లా కమిటీ హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా జిల్లా సిపిఎం కార్యదర్శి గంగయ్య, సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు, వెలగా శివరామయ్య, మజుందార్, కృష్ణమోహన్, తిరుమలరెడ్డి ఆర్టీసీ కుమార్ రవి కిరణ్, శరత్, సుభాషిని, భాస్కర్ రావు, నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు.

'నల్లబర్లీ' కొనుగోలుకు చొరవ తీసుకోవాలి

ప్రజాప్రతినిధులకు రైతు సంఘం నాయకుల వినతి

ప్రజాశక్తి-పంగులూరు

బాపట్ల జిల్లాలో నల్లబర్లీ పొగాకును సాగు చేసిన రైతుల ఇబ్బందులను గమనించి, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ప్రభుత్వాన్ని కదిలించి కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు, సీనియర్ నాయకులు కందిమల్ల రామ కోటేశ్వరావులు కోరారు. ఆదివారం సాయంత్రం పంగులూరులో విలేకరులతో మాట్లాడారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావులు చొరవ తీసుకోవాలని కోరారు. బాపట్ల జిల్లాలో బర్లీ పొగాకు లక్ష ఎకరాల్లో రైతులు సాగు చేశారని, జిల్లాలోని అద్దంకి, పర్చూరు నియోజకవర్గాల్లోనే బర్లీ పొగాకు సాగు అయిందని చెప్పారు. అందులోనూ సుమారు 60 వేల ఎకరాల్లో రైతులు నల్లబర్లి పొగాకును సాగు చేశారన్నారు. ఈ ప్రాంతాల్లో సహజంగా రైతులు సాగు చేసిన మిర్చి, పంటకు గిట్టుబాటు ధరలు లేకపోవడం వలన, గత సంవత్సరం నుండి ఈ ప్రాంతంలో బర్లి పొగాకును రైతులు ఎక్కువగా సాగు చేస్తున్నారని చెప్పారు. కంపెనీల మాటలు నమ్మిన రైతులు, కౌలు రైతులు లక్షలాది రూపాయలు అప్పులు తెచ్చి, పెట్టుబడులు పెట్టి బర్లి పొగాకును సాగు చేశారని, అయితే పొగాకు రైతులు చేతికి రావడంతో తెల్లబర్లి పొగాకు కొంత కొనుగోలు చేశారు కానీ నల్లబార్లీ పొగాకు మాత్రం ఇంతవరకు ఎక్కడా కొనలేదని రామారావు రామకోటేశ్వరావు చెప్పారు. అదిగో అప్పుడు కొంటాం, ఇప్పుడు కొంటాం, అంటూ ఆయా కంపెనీలు రోజులు, నెలలు కాలం గడుపుతున్నారని చెప్పారు. అసలు నల్లబర్లి పొగాకును కంపెనీలు కొంటాయో, కొనవో తెలియని స్థితిలో రైతులు ఉన్నారని వారు తెలిపారు. పొగాకు సాగు చేసిన వారిలో 80 శాతం మంది కౌలు రైతులే ఉన్నారని, కౌలు రైతులకు ప్రభుత్వం ఎక్కడ ప్రోత్సాహం ఇవ్వకపోయినా, రుణ సదుపాయం కల్పించకపోయినా, అప్పులు తెచ్చి సాగు చేశారని, పొగాకు రైతులు ఇళ్లలోనే మండేలు కట్టి నిల్వ ఉందని, అప్పులు ఇచ్చిన వాళ్లు రైతులు ఇళ్ల చుట్టూ తిరుగుతున్నారని రామారావు, రామకోటేశ్వరావు తెలిపారు. గత వారం క్రితం పొగాకు కంపెనీలను రైతు సంఘాలు ప్రతినిధులను పిలిచి కలెక్టర్ మాట్లాడారని, అయినా ఇంతవరకు ఎలాంటి స్పందన లేదని అన్నారు. దీంతో రైతుల్లో కూడా అసహనం మొదలైందని చెప్పారు. కంపెనీల చేత నల్లబర్లి పొగాకును కొనుగోలు చేయించడం అధికారుల చేయి కూడా దాటిపోయిందని, ఈ పరిస్థితుల్లో ఈ ప్రాంత ప్రజాప్రతినిధులుగా, దీర్ఘకాలంగా ఇక్కడ పనిచేస్తున్న మీరైనా చొరవ తీసుకొని, రైతుల ఇబ్బందులను తెలుసుకొని, ప్రభుత్వంతో మాట్లాడాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వంతో కూడా మాట్లాడి నల్లబర్లీ పొగాకును కొనుగోలు చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి రవికుమార్‌ను, శాసన సభ్యుడు సాంబశివరావును కోరారు. బర్లి పొగాకును కూడా పొగాకు బోర్డులోకి చేర్చి బోర్డు ద్వారా నల్లబర్లి పొగాకును కొనుగోలు చేయించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులుగా ఈ ప్రాంత ప్రజలు రైతుల సమస్యలను పరిష్కరించాల్సిన వీరు ఈ విషయంలో తప్పక చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నట్లు వారు తెలిపారు.

మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

ప్రభుత్వం హామీలు అమలు చేయాలి

చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి సత్యనారాయణ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

చేనేత కార్మికులకు అధికార కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అనేక హామీలను ఇచ్చిందని వాటిని వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర వ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేంకు ఈనెల 8, 15 తేదీలలో మండల కేంద్రాలలో ధర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ నేతృత్వంలో రాజోలు గ్రామంలో పర్యటించారు. చేనేత కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకొని ఈనెల 8వ తేదీన చెరుకుపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. చేనేత కార్మికులు, అనుబంధ శాఖల కార్మికులందరికీ 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేసేందుకు మార్గదర్శకాలు జారీ చేయాలని, వర్క్ షెడ్లు నిర్మించుకున్న కార్మికులకు రావలసిన 60 వేల రూపాయల బకాయిలు విడుదల చేయాలని, చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని, చేనేతకు 200 కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయించాలని తదితర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నిర్వహించ తలపెట్టిన మండల కేంద్రాల్లో ధర్నా కార్యక్రమాలను చేనేత కార్మికులు అదరూ పాల్గొని విజయవంతం చేయాలని సత్యనారాయణ కోరారు. కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం ఉపాధ్యక్షుడు దీపాల సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు జి.మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న నాయకులు

రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీల్లో ప్రతిభ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల తిరుమల ఆక్స్‌ఫర్డ్ జూనియర్ కళాశాలలో జరిగిన ఆంధ్రప్రదేశ్ అండర్ 19 టెన్నిస్ బాల్ క్రికెట్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాలికలు సత్తా చాటారు. బాపట్ల జిల్లా జట్టు తరుపున ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చెరుకుపల్లి బాలికల క్రీడా జట్టు అద్భుతంగా ప్రదర్శించడం జరిగింది. రాష్ట్రస్థాయిలో మూడవ స్థానం దక్కించుకున్నారు. బాపట్ల జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు నాయక ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ చైర్మన్ ఏడుకొండల రెడ్డి, సెక్రెటరీ సాయి రంగారెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ వందనా శర్మ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివప్రసాద్, కోచ్ విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.

కప్ అందుకుంటున్న జట్టు

సంతమాగులూరులో భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి-సంతమాగులూరు

మండలంలోని కుందుర్రు, గురిజేపల్లి, వెల్లలచెరువు గ్రామాలలో ఆదివారం శ్రీరామ నవమి పండుగను ఘనంగా నిర్వహించారు. కుందుర్రు చెరువు కట్ట వద్ద వెలసిన ఆంజనేయ స్వామి తిరుణాళ్ల సందర్భంగా గ్రామస్తులు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతేగాక కుందుర్రు గ్రామ టిడిపి నాయకులు, పరిటాల వారి పాలెం గ్రామ టిడిపి యూత్ కమిటీ రెండు భారీ విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేసి రాత్రికి ప్రభలపై సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అలాగే గురిజేపల్లి గ్రామంలో రాములవారి దేవస్థానం కమిటీ నాయకులు, బృందావన భజన కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రేషన్‌లో 'కంది' పోయినట్లేనా..?

- అరకొరగా సరుకుల సరఫరా
- బియ్యం, పంచదార మాత్రమే పంపిణీ
- నాలుగు నెలలుగా కందిపప్పు ఊసే లేని వైనం

రేషన్ సరుకులు తీసుకుంటున్న లబ్ధిదారులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. కందిపప్పు ధరలు బాగా పెరిగాయి. పౌర సరఫరాల శాఖ ద్వారా పంపిణీ చేసే కందిపప్పును వినియోగించుకుందామని రేషన్‌కార్డుదారులు ఆశ పడుతుంటే కూటమి ప్రభుత్వం వారి ఆశలపై నీళ్ల చల్లింది. జనవరిలో కొద్దిమందికి మాత్రంగా కందిపప్పు పంపిణీ చేశారు. ఫిబ్రవరిలో బియ్యం, పంచదారే పంపిణీ చేశారు. మార్చిలోనైనా కందిపప్పు ఇస్తారని కార్డుదారులు ఎదురుచూశారు. మార్చిలో కూడా ఇవ్వలేదు. ఏప్రిల్ నెలలోనైనా ఇస్తారనుకుంటే ఇవ్వలేదు. దీంతో రేషన్ కార్డు దారులు మండిపడుతున్నారు. బయట మార్కెట్‌లో కిలో కందిపప్పు ధర రూ.160 నుంచి రూ.180 పలుకుతోంది. ఎండీయూ వాహనాల ద్వారా కిలో రూ.67 కందిపప్పు లభిస్తుండటంతో కొంతవరకు కార్డుదారులు సంతోషించారు. కేవలం కొన్ని నెలలు మాత్రమే ఎండీయు వాహనాల ద్వారా కందిపప్పు పంపిణీ చేశారు. అనంతరం చేతులెత్తేయడంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

రేషన్‌కార్డులు ఇలా..

యర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని యర్రగొండపాలెం మండలంలో 43 రేషన్ షాపుల పరిధిలో 19,900 రేషన్ కార్డులున్నాయి. త్రిపురాంతకం మండలంలో 35 రేషన్ షాపుల పరిధిలో 18,900 రేషన్ కార్డులున్నాయి. పుల్లలచెరువు మండలంలో 42 రేషన్ షాపుల పరిధిలో 17,750 రేషన్ కార్డులున్నాయి. పెద్దదోర్నాల మండలంలో 30 రేషన్ షాపుల పరిధిలో 13,460 రేషన్ కార్డులున్నాయి. పెద్దారవీడు మండలంలో 23 రేషన్ షాపుల పరిధిలో 13,500 రేషన్ కార్డులున్నాయి. ఇలా నియోజకవర్గం పరిధిలో మొత్తం 83,520 రేషన్ కార్డులకు గాను ప్రతినెలా 1100 మెట్రిక్ టన్నుల బియ్యం, 83.50 మెట్రిక్ టన్నుల కందిపప్పు, 41.50 మెట్రిక్ టన్నుల పంచదార సరఫరా కావాల్సి ఉంది. అయితే కేవలం 1100 మెట్రిక్ టన్నుల బియ్యం, 41.50 మెట్రిక్ టన్నుల పంచదార మాత్రమే సరఫరా చేసి చేతులు దులుపుకున్నారు. కందిపప్పును సరఫరా చేయడం లేదు.

బియ్యం, పంచదారతోనే సరి..

ప్రతి నెలా రేషన్ కార్డుదారులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా వస్తున్న ఉచిత బియ్యం మాత్రమే అందజేస్తున్నారు. కూటమి నాయకులు ఎన్నికల్లో రేషన్ డిపో ద్వారా అన్ని రకాల పప్పులు రాయితీ ధరకు పంపిణీ చేస్తామని తెలిపారు. సంక్రాంతి కానుకలు అందిస్తామని హామీ ఇచ్చారు. కానుక మాట అలా ఉంచితే ప్రతి నెలా ఇచ్చే సరుకులు సక్రమంగా ఇవ్వడంలేదు. అధికారం చేపట్టిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు. వరుసగా నాలుగు నెల నుంచి రేషన్ వాహనాల ద్వారా బియ్యం, చక్కెర తప్ప మిగిలిన సరుకులు ఇవ్వడం లేదు. ఈ నెలలో బియ్యం తప్ప పంచదార, కందిపప్పు ఇవ్వలేదని కార్డుదారులు ఆందోళన వ్యక్తం చేశారు. నాలుగు నెలలుగా కందిపప్పు రాకపోవడంతో రేషన్ డీలర్లను నిలదీస్తున్నారు.

పేదలపై చిన్నచూపు

పాలువాయి యశోద, యర్రగొండపాలెం

కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక ఒక్క హామీని కూడా సక్రమంగా నెరవేర్చలేదు. కనీసం కందిపప్పు కూడా కార్డుదారులకు ఇవ్వడంలేదు. జనవరిలో అక్కడక్కడ ఇచ్చారు. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలో మొండి చేయి చూపారు. వచ్చే నెలలో అయినా కందిపప్పు సరఫరా చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలి.

కందిపప్పు కొనలేకపోతున్నాం

షేక్ మియా సాహెబ్, యర్రగొండపాలెం

రేషన్ షాపుల ద్వారా రూ.67లకు అందే కందిపప్పు బయట మార్కెట్‌లో రూ.180 పెట్టి కొనుగోలు చేయలేకపోతున్నాం. ఉపాధి పనులు లేక, వ్యవసాయ పనులు అంతంతమాత్రంగానే ఉండి పూట గడవని పేదలకు ఆదుకోవాల్సిన ప్రభుత్వం వరుసగా మూడు నెలల నుంచి కందిపప్పును సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందిగా మారింది. పేదలు పప్పన్నం తినడమే మానుకున్నారు. అధికారులు స్పందించి ప్రతినెలా కార్డుదారులకు కందిపప్పు సరఫరా చేయాలి.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మండవ మురళీకృష్ణ

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

శ్రీరామనవమి సందర్భంగా ఒంగోలు మండలం కరవది గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సూర్యశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు మండవ మురళీకృష్ణ ఆదివారం ప్రారంభించారు. అనంతరం అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కరవది గ్రామంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సలహాదారుడు మండవ సుబ్బారావు, షేక్ సర్దార్ బాషా, అలా హనుమంతరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు, మండవ సాయి సుందర్, బొడ్డపాటి వెంకట్, ముప్పవరపు నవీన్ ,మోటుపల్లి వెంకటేశ్వర్లు, సింగంశెట్టి జాలయ్య , సింగంశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ శాంతకుమారి

నడకతో ఆరోగ్యం

డాక్టర్ చాపల వంశీకృష్ణ

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

స్థానిక రంగారాయుడు చెరువు వాకింగ్ ట్రాక్ వద్ద శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో బిపి, షుగర్, హెచ్‌బి, పాదాల నరాల స్పర్శ పరీక్ష, ఎముకల పటుత్వ సాంద్రత పరీక్ష ,పల్స్ ఆక్సీ మీటర్ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. సుమారు 250 మంది ఈ వైద్యసేవలు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత, ప్రముఖ ఎముకలు మరియు కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రతిరోజూ 45 నిమిషాల పాటు నడక, శారీరక వ్యాయామం చేయడం వల్ల గుండె జబ్బులు, ఊబకాయం, దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా ఆరోగ్యకరంగా ఉండవచ్చునని తెలిపారు. ప్రముఖ సీనియర్ ప్రసూతి మరియు స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ చాపల శాంత కుమారి మాట్లాడుతూ రోజు వాకింగ్ చేయడం వల్ల స్త్రీలలో పిసిఒడి సమస్యలు, హార్మోన్ల అసమతుల్యత, అనేక అనారోగ్య సమస్యలను దూరం చేయవచ్చని తెలిపారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ప్రతినెలా మొదటి గురువారం గర్భిణులకు ఉచితంగా స్కానింగ్ చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా అన్ని మల్టీ స్పెషాలిటీ విభాగాలకు ఉచితంగా ఓపి, బీపీ , షుగర్, థైరాయిడ్, ఎముకల పటుత్వ సాంద్రత పరీక్ష, నరాల స్పర్శ పరీక్ష, ఈసీజీ, ఊపిరితిత్తుల సామర్థ్య పరీక్ష ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాయితీపై రక్త పరీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు. ఈ వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్ వైద్య నిపుణులు డాక్టర్ కొప్పోలు సౌమిత్ర పల్లవ్, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ షేక్ ఖాసిం సైదా, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు గోపి,అనీల్, హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చదరంగం ఆడుతున్న మహిళా ఉద్యోగులు

ఉద్యోగుల ఐక్యతకు క్రీడలు దోహదపడతాయి

ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

క్రీడలు వినోదం, మానసిక ఉల్లాసంతోపాటు ఉద్యోగుల మధ్య ఐక్యత, స్నేహస్ఫూర్తిని పెంపొందించేందుకు దోహదపడతాయని బ్యాంకు ఉద్యోగ సంఘ నాయకులు పేర్కొన్నారు. బ్యాంకింగ్ రంగంలో చరిత్ర కలిగిన ట్రేడ్ యూనియన్లలో ఒకటైన 'ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (ఐబె) 80వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక హైదర్ క్లబ్‌లో బ్యాంకు ఉద్యోగులకు ఆదివారం క్రీడా పోటీలు నిర్వహించారు. అసోసియేషన్ సభ్యులు తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులు, వారి కుటుంబాల మధ్య ఐక్యత కోసం, సామాజిక చైతన్యం కోసం ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 12,13,14 తేదీలలో పురుషుల క్రికెట్ టోర్నమెంట్ విజయవాడలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వివిధ జిల్లాల నుంచి ఆరు టీంలు పాల్గొంటాయని, ప్రకాశం యూనిట్ నుంచి కూడా ఈ ఈవెంట్ కు తలపడనున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా పురుషులు, మహిళా ఉద్యోగులకు షటిల్, చెస్, కేరమ్స్ లాంటి పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్నవారందరికీ 'ఐబె' ప్రకాశం జిల్లా కమిటీ తరపున కతజ్ఞతలు తెలిపారు. ఈనెల 20న ఒంగోలులో నిర్వహిస్తున్న అసోసియేషన్ వ్యవస్థాపక దినోత్సవం వేడుకలలో విజేతలకు బహుమతులు ప్రధానం చేయనున్నట్లు నాయకులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో 'ప్రకాశం డిస్ట్రిక్ట్ బ్యాంకు ఎంప్లాయిస్ కో ఆర్డినేషన్ కమిటీ సెక్రటరీ రాజీవ్ రతన్ దేవ్, ప్రెసిడెంట్ సుబ్బారావు, రామయ్య, ఉమాశంకర్, బ్రహ్మయ్య, బ్రహ్మయ్య నాయుడు, షేక్ హసన్, ఏడుకొండలు, కార్యవర్గ సభ్యులు, బ్యాంకు ఉద్యోగులు, విశ్రాంత బ్యాంకు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలు

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

స్థానిక నిర్మల్ నగర్‌లో శ్రీరామ నవమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల్ నగర్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఎదురుకోలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఎద్దోర్ల ములుకుట్ల సుబ్రమణ్య శర్మ, కోటేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పి.మాధవి, కృష్ణవేణి ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు నిర్వహించార. ఆయా కార్యక్రమాల్లో కమిటీ అధ్యక్షుడు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, గౌరవాధ్యక్షుడు తాటిపర్తి గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు డాక్టర్ కంచర్ల సుబ్బారావు ప్రధాన కార్యదర్శి ఎన్.భాస్కరరావు సంయుక్త కార్యదర్శి సోమేపల్లి వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు యు.ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, కిరణ్ పాల్గొన్నారు.

ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

స్థానిక రాజీవ్ నగర్‌లోని జూబ్లియంట్ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఆది వారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్.విజయ్ కుమార్ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో విశాలమైన ఆట మైదానం కలిగి చక్కని వాతావరణంలో పిల్లలు చదువుకునేలా పాఠశాల ఏర్పాటు చేసిన యాజ మాన్యాన్ని అభినందించారు. పిల్లలు చక్కగా చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కమర్షియల్ టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ వేణుగోపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు మంచి క్రమశిక్షణ, నడవడికతో తల్లిదండ్రులకు సంతోషం కలిగించాలని తెలిపారు. ఇఎన్‌టి సర్జన్ డాక్టర్ కొర్రపాటి సుధాకర్ మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులు సెల్‌ఫోన్స్‌తో ఎక్కువ కాలం గడుపుతున్నారని, తల్లిదండ్రులు అది గమనించి మంచి పుస్తకం పఠనం, ఆటపాటల ద్వారా

బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే

విద్యార్థులలో సృజనాత్మకత పెంపొందించాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ ఆదర్శ భావాలు, ఆరోగ్యకరమైన వాతా వరణంలో విద్యార్థులు విద్య అభ్యసించేందుకు ఇలాంటి పాఠశాలను నిర్మించామన్నారు. అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు, పతకాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు

ఘనంగా 'బూచేపల్లి' జన్మదిన వేడుకలు

కేకు కట్‌చేస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి-దర్శి

స్థానిక ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి జన్మదిన వేడుకలు వైసిపి కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. పూలమాలలు, దృశ్యాలు వలతో అభిమానులు పెద్ద ఆత్మీయ సన్మానం చేశారు. అన్ని మండలాల్లో బూచేపల్లి జన్మదిన వేడుకలు నిర్వహించారు. పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాద రెడ్డి సతీమణి నందినితోపాటు కుటుంబ సభ్యులు, వైసిపి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి, తూము సుబ్బారెడ్డి, చింత శ్రీనివాసరెడ్డి, కాకర్ల కృష్ణారెడ్డి, వెంకటసుబ్బయ్య, ఎంపీపీలు గొల్లపాటి సుధారాణి, అచ్చయ్య, సుంకర సునీత, బ్రహ్మానం దరెడ్డి, ఉషా, మురళి, మహిళా నాయకురాలు జయంతి, పోసం మధుసూదనరెడ్డి, కెవి రెడ్డి, సోము దుర్గారెడ్డి, ఇతడి దేవదానం, మిల్లర్ బుజ్జి, కేసర్ శ్రీనివాసరెడ్డి, భాషా, కొల్ల భాస్కర్, కుందూరు నరసింహారెడ్డి, ఇత్తడి దేవదానం పాల్గొన్నారు.

తాళ్లూరు : వైసిపి జిల్లా అధ్యక్షులు, శాసన సభ్యులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయనను కలిసి గజమాలతో సత్కరించి చిత్ర పటం బహుకరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి స్టేట్ జాయింట్ సెక్రటరీ, మాజీ ఎంపీపీ పి మధుసూదనరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు తూము సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ మోషే, ఎంపీటీసీ ప్రభుదాస్, యెహెూను, సొసైటీ మాజీ ప్రెసిడెంట్ జయరాంరెడ్డి, కుమ్మిత నాగిరెడ్డి, గుజ్జుల యోగిరెడ్డి, సంగు కొండారెడ్డి, ఆలోకం హరిబాబు, కటకంశెట్టి శ్రీను, దేవదానం, గువ్వల శ్రీను, అంజిరెడ్డి, జక్కుల రామకృష్ణ, గోపు శ్రీను, లక్కవరం సర్పంచ్ ఎంపీటీసీ బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, లతీఫ్ పాల్గొన్నారు.

డాక్టర్ బూచేపల్లిని సత్కరిస్తున్న తాళ్లూరు వైసిపి నాయకులు

ఆలయ కమిటీ

ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారంలో మాజీ ఎమ్మెల్యే ఉడుముల

కోదండ రామాలయం పాలక మండలి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని చినారికట్లలో శ్రీగంగాపార్వతీ సమేత శ్రీచెన్నమల్లేశ్వరస్వామి, కోదండ రామాలయ నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవం ఆదివారం నిర్వహించారు. కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, పారిశ్రామికవేత్త ఉడుముల లక్ష్మీనారాయణరెడ్డి ఆధ్వర్యంలో నూతన పాలక మండలి చైర్మన్‌గా గోదా వెలుగొండరెడ్డి, వైస్ చైర్మన్‌గా మోరబోయిన మురళీకృష్ణ, కోశాధికారిగా ఏలూరి సంజీవరెడ్డి, కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఆలయ అభివృద్ధికి పాలక మండలి సభ్యులు కృషి చేయాలని కోరారు.

కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎమ్మెల్యే కదిరి బాబూరావు

సీతారాముల కల్యాణంలో 'కదిరి'

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండలంలోని శీలంవారిపల్లిలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ కోదండరామస్వామి 40వ కళ్యాణ మహోత్సవంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, గన్నవరం మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. కదిరి బాబురావు దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కదిరి ప్రకాశ్‌రావు, కదిరి పార్ధసారధి, సర్పంచ్ షేక్ బుజ్జి, ఉపసర్పంచ్ టి బాబురావు, మాజీ ఎంపిటిసి మునగల నారాయణరెడ్డి, మూరం కాశిరెడ్డి, ఇరగని చలపతిరావు పాల్గొన్నారు.

ప్రసన్నాంజనేయ తిరునాళ్లలో పోటాపోటీగా విద్యుత్ ప్రభలు

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని లంకోజనపల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి తిరుణాళ్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యం లో అన్నదాన ఏర్పాటు చేశారు. టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ గొట్టి పాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ స్వామి వారిని దర్శించుకున్నారు. టిడిపి ఆధ్వర్యంలో ఒక విద్యుత్ ప్రభ, వైసిపి ఆధ్వర్యంలో మరొక విద్యుత్ ప్రభ ఏర్పాటు చేశారు. జనసేన ఆధ్వర్యంలో పాటకచేరిని ఏర్పాటు చేశా రు. డిఎస్పీ బి లక్ష్మీనారాయణ, సిఐ వై రామారావు పర్యవేక్షణలో ఎస్ఐ మురళి, ఇతర ఎస్ఐలు బందోబస్తు ఏర్పాటు చేశారు.

టిడిపి విద్యుత్ ప్రభ

వైసిపి విద్యుత్ ప్రభ

దర్శి : మండలంలోని లంకోజనపల్లి ఆంజనేయస్వామి తిరుణాల సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత సాగర్ దంపతులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ నాయకులు దారం సుబ్బారావు, సానే సుబ్బయ్య, చిన్న తదతరులు పాల్గొన్నారు.

డల్లాస్‌లో డాక్టర్ పెమ్మసానిని కలసిన ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

అమెరికాలోని డల్లాస్ నగరంలో కేంద్ర గ్రామీణాభివృద్ధి, సమాచారశాఖ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌ను మార్కాపురం, ఆముదాలవలస ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, కూన రవికుమార్ మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు. ఆయా నియోజకవర్గాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, కొన్ని రహదారులు మరమ్మత్తులకు గురయ్యాయని, మరి కొన్ని ప్రాంతాల్లో రహదారుల సౌకర్యం లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. రహదారులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అందుకు కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సానుకూలంగా స్పందించారని ఎంఎల్ఎ నారాయణరెడ్డి తెలిపారు. ఇటీవల తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్న కొనకనమిట్ల మండలం బచ్చలకూరపాడు గ్రామానికి చెందిన (ఎన్ఆర్ఐ) కాసు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాసు వెంకటేశ్వరరెడ్డి, మార్కాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో గత 13ఏళ్లుగా ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కాసు వెంకటేశ్వరరెడ్డిని కేంద్రమంత్రి అభినందించారు.

కేంద్రమంత్రిని కలిసిన ఎమ్మెల్యేలు కందుల, కూన రవి

కూటమి పాలనలోనే ప్రజాసంక్షేమం

ప్రజాశక్తి-దర్శి

పట్టణంలోని అద్దంకి రోడ్డులోని సీతారామస్వామి దేవస్థానంలో కళ్యాణ మహోత్సవంలో తెలుగుదేశం ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, కడియాల లలిత సాగర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్నదానంను గొట్టిపాటి లక్ష్మి, లలిత సాగర్ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌బాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం నడుస్తుందని అన్నారు. సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా ప్రజాస్వామ్యతంగా ప్రజలు ఆనందంగా జీవించేందుకు, ప్రజలకు మంచి చేయాలన్న సంకల్పంతో స్వర్ణాంధ్ర వైపు పరుగులు తీస్తుందని అన్నారు. తాను దర్శి గడ్డపై అడుగిడి ఏడాది పూర్తయిందని అన్నారు. ఈ ఏడాది కాలంలో ప్రజల అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి చేసే సంకల్పంతో తన ప్రయత్నం సాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దారం సుబ్బారావు, చిన్నా, కర్నా శ్రీను, గోపు వెంకటేశ్వర్లు, వాసు, జూల్లి కోటేశ్వరరావు, సంగు ఏడుకొండలు, మధు పాల్గొన్నారు.

కల్యాణంలో పాల్గొన్న డాక్టర్ లక్ష్మి, డాక్టర్ లలితసాగర్

వేడుకగా కోదండరాముని కల్యాణం

ప్రజాశక్తి-కొండపి

శ్రీరామనవమి పండుగ సందర్భంగా ఆదివారం వాడ వాడలా కోదండరాముని కళ్యాణాన్ని వేడుకగా నిర్వహించారు. కామేపల్లి రోడ్డులోని కోదండరామాలయం నందు హనుమత్ లక్ష్మణ సమేత సీతారాములకు ఆలయ అర్చకుల ఆ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. స్వామి వారి కళ్యాణాన్ని చూసేందుకు చుట్టు పక్కల గ్రామాల నుంచి ప్రజలు హాజరయ్యారు. స్వామి ఉత్సవ మూర్తులకలు ప్రత్యేకంగా అలంకరించారు. దంపతులు జంటలుగా కూర్చుని కళ్యాణాన్ని నిర్వహించారు. కట్టావారిపాలెంలోనూ సీతారాముల కళ్యాణం ఊరి వికాసం, అంగలకుర్తి నరసింగరావు దంపతులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసంతర్పణ చేశారు. వడపప్పు, పానకం భక్తులకు పంచి పెట్టారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

8న ప్రజాదర్బార్

ప్రజాశక్తి - దొనకొండ

స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణలో టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆధ్వర్యంలో మంగళవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు సమస్యలను తెలిపితే పరిష్కారంకు తగిన చర్యలు తక్షణ పరిష్కారం చేస్తారని, మిగిలిన సమస్యలను అధికారులు విచారించి పరిష్కరిస్తారని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే మధ్యాహ్నం 2 గంటల నుండి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని కోరారు.

రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలంలోనీ ఈస్ట్ గంగవరంలో గుజ్జుల వెంకట సుబ్బారెడ్డి అక్రమంగా నిల్వ ఉంచిన రూ.93610 విలువ చేసే 64 ప్లాస్టిక్ బ్యాగుల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్సుమెంట్ డిప్యూటి తహశీల్దార్ స్వాదీనం చేసుకున్నారు. ముద్దాయిని అదుపులోనికి తీసుకొని, తదుపరి చర్యలు నిమిత్తం పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐకి అప్పగించారు. ఎస్ఐ ఎస్.మల్లికార్జునరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునారు.

బాబూరావును ఆహ్వానిస్తున్న వైసిపి నాయకులు

'కదిరి'ని కలిసిన వైసిపి నాయకులు

ప్రజాశక్తి- సిఎస్ పురం రూరల్

మండలంలోని వైసిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావును ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. వైసిపి మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాపరెడ్డి, నారాయణస్వామి ఆలయ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి తదితర నాయకులు శీలంవారిపల్లిలో కదిరి బాబురావును కలిసి సిఎస్‌పురంలోని ఆర్ఎంఎస్ కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించే వైసిపి మండల కార్యకర్తల సమావేశానికి హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో కదిరి ప్రకాష్‌రావు, కదిరి రమణయ్య, సర్పంచ్ షేక్ ఖాదర్ బి బుజ్జి, ఉప సర్పంచ్ తీకనం బాబురావు, సిద్దు వెంకటరెడ్డి, దుగ్గిరెడ్డి కృష్ణారెడ్డి, ఇండ్ల బాలయ్య, బసివి చంద్రశేఖర్, మన్నేపల్లి రవి, మునగల నారాయణరెడ్డి, సిద్దు వెంకటేశ్వరరెడ్డి, దుగ్గిరెడ్డి రమణారెడ్డి ఉన్నారు.

దోమలు బాబోయ్ దోమలు..

ఎక్కడికక్కడే నిలిచిన మురుగు

కంటి మీద కునుకు లేని బాపట్ల ప్రజలు

అమలుకు నోచుకోని నాయకుల హామీ

ప్రజాశక్తి-బాపట్ల

జిల్లా కేంద్రమైన బాపట్ల దోమల ఉత్పత్తి కేంద్రంగా మారింది. బాపట్ల జిల్లా స్థాయికి ఎదిగినప్పటికీ దోమల నివారణలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు. ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోవడంతో దోమలకు నిలయంగా మారింది. దోమల నిర్మూలనకు మునిసిపల్ అధికారులు చర్యలు చేపట్టడం లేదు. అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు. చీకటి పడితే పట్టణంలో దోమలు దాడికి ప్రజలు అల్లాడుతున్నారు. పట్టణంలో మురుగునీటి పారుదలకు మార్గం సక్రమంగా లేదు. దోమలు అంటే ఏముందిలే, మున్సిపాలిటీలో ముదురు దోమలు ఉండవా అన్నట్లుగా మునిసిపల్ అధికారులు దోమల నివారణ పట్ల వ్యవహరిస్తున్న తీరు పట్టణ ప్రజలకు రాత్రుళ్ళు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ప్రధానంగా పట్టణంలో ఇళ్ల నుంచి వచ్చే మురుగనీటి పారుదల వ్యవస్థ సక్రమంగా లేదు. మురుగునీరు పారుదలకు నిర్మించిన సైడ్ డ్రెయిన్ల ద్వారా ప్రవాహానికి వాటం సరిగాలేక ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయింది.

పట్టించుకోని అధికారులు..

పట్టణంలో మురుగునీరు ఎక్కడికక్కడ బయటకు పంపేందుకు వనరులు ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు దానిపై దృష్టి సారించడం లేదు. పట్టణంలో పటేల్ నగర్, ఎస్ఎన్‌పి అగ్రహారం, పాత బస్టాండు, శంగారపురం, భీమవారిపాలెం తదితర ప్రాంతాల్లో మురుగునీటిని సైడు డ్రెయిన్ల ద్వారా పంపేందుకు పట్టణ నడిబొడ్డులోనే భీమునిగుంటవాగు (త్రవ్వకాలవ) ఉంది. అయినప్పటికీ దాని ద్వారా మురుగునీటిని తరలించే ఆలోచనలు మునిసిపల్ అధికారులకు లేదు. రైలుపేట ప్రాంతంలో మురుగునీటిని పట్టణ శివారులోశ్యాంపు డ్రెయిన్ (మురుగు కాల్వ) ద్వారా పంపే మార్గం ఉంది. రైలు పేట

పటేల్ నగర్‌లో కాలువలో నిలిచిన మురుగు

మూడు, నాలుగు, ఐదు వార్డుల్లో ఎక్కడ నీరు అక్కడే మురుగు కాలవలో నిలిచిపోయి ఉంది. దాన్ని శుభ్రపరిచి దోమలు నివారించండి బాబోయ్ అని ప్రజలు గగ్గోలు పెడుతున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్న తీరు పట్టణంలో విమర్శలకు తావిస్తోంది.

నీటి మూటగా నాయకుల హామీ..

ప్రభుత్వాలు, ప్రజా ప్రతినిధులు మారినా బాపట్లలో దోమల నివారణకు చేపట్టిన దాఖలాలు లేవు. గాదె వెంకటరెడ్డి శాసనసభ్యులుగా ఉన్న కాలంలో బాపట్లలో అండర్ డ్రైనేజీ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేసేందుకు పూనుకున్నారు. అయితే ఇసుక ప్రాంతం కావడంతో అండర్ డ్రైనేజీ వ్యవస్థకు అనుకూలంగా ఉండదని దాన్ని వదిలేశారు. కోన రఘుపతి ఎమ్మెల్యే అయ్యాక దోమలను సమూలంగా నిర్మూలిస్తానని పలు హామీలు ఇచ్చారు. హామీలతోనే ఐదేళ్లు అధికారం, మరో ఐదేళ్లు ప్రతిపక్షంలో ఆయన పదవీ కాలం పూర్తయింది. ఎన్నికల హామీల్లో ప్రధానంగా దోమల నిర్మూలనకు వైసిపి ప్రభుత్వంలో కోన రఘుపతి ఇచ్చిన హామీని నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఎన్నికలకు ముందు విమర్శలు చేసిన ప్రస్తుత ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ దోమల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై కనీసం దృష్టి సారించడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారంలోకి వచ్చి 10 నెలలైనా దోమలు నిర్మూలనకు చేపట్టిన చర్యలపై కనీసం ఒక ప్రకటనైనా చేయకపోవడం శోచనీయమని ప్రజలు విమర్శిస్తున్నారు.

ప్రజా పతినిధులు హామీలు ఇచ్చినంత తేలిగ్గా దోమల నివారణకు చర్యలు చేపట్టకపోవడం ప్రజా సమస్యలపై పాలకులుకున్న చిత్తశుద్ధి ఏ పాటిదో అర్థం అవుతుందని ప్రజల్లో చర్చనీయాంశమైంది. చిన్న దోమే కదా అని ఊరు కుంటే ఆ దోమలతో ప్రజలకు అంటురోగాలు ప్రబలి అనారోగ్యం పాలవుతున్నారనే ప్రాథమిక అవగాహన సైతం ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఉంటే బాపట్లలో దోమల నిర్మూలనకు చేపట్టాల్సిన చర్యలపై అధికారులతో నిర్వహిస్తున్న సమీక్షలతోనే సరిపెడతారా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏసీ గదుల్లో శయనించే ప్రజాప్రతినిధులు, అధికారులకు దోమలతో సామాన్యులు పడుతున్న బాధలు ఏం తెలుస్తాయని ప్రజలు వాపోతున్నారు. దోమలు లేని బంగారు బాపట్లగా తీర్చిదిద్దుతానని శాసనసభ్యులు నరేంద్ర వర్మ ఇచ్చిన హామీలు అమలకు నోచుకోవడం లేదు.

ఎమ్మెల్యే ఇంటి పరిసరాల్లోనే ఫాగింగ్..

మున్సిపల్ అధికారులు కేవలం శాసనసభ్యుని ఇంటి పరిసరాల్లోనే ఫాగింగ్ చేసి దోమలను తమ ఇళ్లపై తరుముతున్నారని విజయలక్ష్మి పురంలో ఒక న్యాయవాది వాపోయారు. బాపట్లలో ఇంత తీవ్రంగా దోమల సమస్య ఉన్నా స్థానిక శాసనసభ్యులు పట్టించుకోలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. దోమలు లేని బాపట్లగా తీర్చిదిద్దుతానని శాసనసభ్యులు ఎన్నికల్లో నియోజకవర్గ స్థాయిలో ప్రకటించిన మేనిఫెస్టో గుర్తు చేసుకోవాల్సి ఉంది. బాపట్ల పురపాలక సంఘానికి ప్రస్తుతం పాలకవర్గం లేదు. అందువల్ల అడిగే నాధుడు లేనట్లుగా అధికారులు వ్యవహరించడం శోచనీయం. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని బాపట్లలో దోమల నివారణకుప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వేడుకగా శ్రీరామనవమి

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

శ్రీ కోదండరామస్వామి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో మండల పరిధిలోని రాజుగారిపాలెం గ్రామంలో శ్రీ సీతారాముల కల్యాణ వేడుకలు కన్నుల పండుగగా నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి భక్తులు హాజరవ్వడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. గత 36 సంవత్సరాలుగా కులమతాలకు, పార్టీలకు అతీతంగా రాజుగారిపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న రాముల వారి కళ్యాణ వేడుకలు ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ప్రాముఖ్యతను సంతరించుకుంది. ఆదివారం జరిగిన కళ్యాణ వేడుకలు శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానం కమిటీ నిర్వాహకులు ఉప్పలపాటి తిరుపతి రాజు, కళ్లేపల్లి శ్రీనివాసరాజు, వేజెండ్ల వెంకటేశ్వర్లు, ఇన్నమూరి సత్యనారాయణ, మురహరి పుల్లయ్య, ఉప్పలపాటి విషుమూర్తి రాజు, వీరరాఘవ రాజు, అచ్చిరాజుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు ఓమ్ నమశివయా ఆధ్వర్యంలో 27 జంటలు కళ్యాణంలో పాల్గొన్నాయి. రాజుగారిపాలెంలో ప్రతి ఏటా జరిగే కల్యాణ వేడుకలను గ్రామ ప్రజలంతా ఏకతాటిగా నిలబడి నిర్వహించడం విశేషం.

కల్యాణంలో పాల్గొన్న మహిళలు

పర్చూరు: మండలంలోని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆలయాలు రామనామంతో మారుమ్రోగాయి. నాగులపాలెంలోని ఆంజనేయస్వామి వారి ఆలయంలో సీతారాముల కళ్యాణాన్ని వేద మంత్రోచ్చారణాల మధ్య కనుల పండుగ నిర్వహించారు. గ్రామంలోని భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు. అలాగే పర్చూరులోని అష్టలక్ష్మి ఆలయంలో, శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో వై జంక్షన్ వద్ద కొలువై ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో, తూర్పు బజారు రామాలయంలో, శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించగా భక్తులు తిలకించారు. అలాగే ఉప్పుటూరు గ్రామంలోని పాఠశాల ఆవరణలో కొలువై ఉన్న ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కనుల పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా కోలాటం మాస్టర్ చింతగుంట సాంబయ్య ఆధ్వర్యంలో గోరంట్ల వారి పాలెం వంకాయలపాడు మహిళలచే కోలాటం నిర్వహించారు. శ్రీరామనవమి సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నిర్వాహకులు కాల్వ సత్యనారాయణ గ్రామస్తులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఉప్పుటూరు చుట్టుపక్కల గ్రామాల భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

అద్దంకి: శ్రీరామనమి పండుగ సందర్భంగా శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి వారి దేవస్థానం శింగరకొండలో శ్రీ రాములవారి కళ్యాణము ఘట్టమనేని శ్రీనివాసరావు దంపతులచే అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివార్లను దర్శించుకున్నారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అద్దంకి పట్టణంలోని కార్పెంటర్స్ ఉడ్ కాంప్లెక్స్ ఆధ్వర్యంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం శ్రీరామనవమి పూజ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పామర్తి శ్రీనివాసరావు, సింగరకొండ అన్నదాన సత్రం అధ్యక్షులు దంతనాల కనకరత్నాచారి, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు అద్దంకి నరేష్, బాపట్ల జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం ప్రధాన కార్యదర్శి మునగంటి నరసింహ చారి, హరిబాబు, బాపూజీ, ఆంజనేయులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అద్దంకిలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

యద్దనపూడి: మండలంలోని అన్ని గ్రామాలలోని శ్రీరామ దేవాలయాలో శ్రీరామ నవమి పండుగను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ దేవాలయాలలో జంటలు జంటలుగా భార్య భర్తలు పూజలలో పాల్గొని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం భక్తులుకు వడపప్పు, పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యనమదల శ్రీరామ దేవస్థానం పూజారి డి.శ్రీనివాస్, ప్రసాద్, శ్రీను, ఆయా గ్రామాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

సిఐ సుబ్బారావు ను సన్మానిస్తున్న తేజ యాదవ్

సిఐ సుబ్బారావుకు సన్మానం

ప్రజాశక్తి-చీరాల

చీరాల ఒకటవ పట్టణ నూతన సీఐగా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన సూరేపల్లి సుబ్బారావును ఆదివారం టీడీపీ పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీను మర్యాద పూర్వకంగా కలిశారు. బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు. అదే విధంగా పలువురు ఆయన కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా తెలుగు యువత నాయకులు తేజ యాదవ్ ఆధ్వర్యంలో పలువురు నాయకులు సిఐ సుబ్బారావును ఘనంగా సత్కరిచారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. చీరాల పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై పటిష్టమైన చర్యలు చేపట్టాలని గజవల్లి శ్రీను సీఐను కోరారు.

బాలికల భవిష్యత్తుకు భరోసా

(మొదటిపేజీ తరువాయి)

తరగతుల్లో ఖాళీలను బట్టి సీట్లు కేటా యిస్తారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 40 సీట్లు, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఖాళీలను బట్టి సీట్లు కేటాయిస్తారు.

వీరికి తొలి ప్రాధాన్యం..

అనాధ బాలికలు, సింగిల్ పేరెంట్, పేద పిల్లలతో పాటు బడి బయట ఉన్న పిల్లలు, బడి మానేసినవారు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బాలికలకు తొలి ప్రాధాన్యత కింద కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ప్రవేశాలు కల్పిస్తారు. వలస కూలీల చిన్నారులు, కార్మిక శాఖ అధికారులు సిఫారసు చేసిన వారికీ ప్రవేశాల్లో ప్రాధాన్యం ఉంటుంది.

గుణాత్మక విద్యాబోధన..

కేజీబీవీ పాఠశాలలో బాలికలకు క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో గుణాత్మక విద్యను అందిస్తున్నారు. ఆంగ్ల మాధ్యమం కూడా బోధిస్తున్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ఏ మాత్రం తీసిపోని విధంగా బోదన చేస్తున్నారు. రెగ్యులర్ పాఠ్యాంశాల బోధనతో పాటు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు, కంప్యూటర్ విద్య, క్రీడల్లో శిక్షణ ఇస్తున్నారు. విద్యతో పాటు కుట్లు, అల్లికలు, టైలరింగ్, బొమ్మల తయారీ, పేపర్లతో వివిధ రకాల నమూనాలు తయారు చేయడం నేర్పుతున్నారు. కబడ్డీ, టెన్నిస్, వాలీబాల్, సాఫ్ట్‌బాల్, హాకీ, టెన్నికాయిట్ తదితర క్రీడల్లో శిక్షణనిస్తున్నారు.

ఆహ్లాదకర వాతావరణం

- శైలజ, పదో తరగతి

యర్రగొండపాలెంలోని కేజీబీవీ పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉంది. నిత్యం వైద్య సిబ్బంది పర్యవేక్షణలో విద్యార్థినులు ఉంటారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో స్టడీ అవర్స్ జరుగుతాయి. ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ చూపిస్తారు. పౌష్టికరమైన ఆహారాన్ని అందిస్తారు.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి

ఎస్ తిరుమలాదేవి, ప్రిన్సిపాల్, కేజీబీవీ, యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలోని కేజీబీవీలో 6వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో మాత్రమే ఈ నెల 11వ తేదీ దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుల గడువు ముగియగానే పరిశీలన చేసి ప్రవేశ తేదీలను నిర్ణయిస్తాం. పేద విద్యార్థినులకు కేజీబీవీలో ప్రవేశం ఒక సువర్ణావకాశం. కేజీబీవీ విద్యార్థులు చదువు, ఆటపాటలతో పాటు మెరుగైన ఫలితాలను సాధిస్తున్నారు.

వైసిపి జిల్లా అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు చెబుతున్న వైసిపి నాయకులు

బూచేపల్లి జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- ఒంగోలు సిటీ

వైసిపి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ తల్లి, జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ తో కలసి కేక్ కట్ చేశారు. జిల్లా నలుమూలల నుంచి వైసిపి నేతలు తరలి వచ్చి గజమాలలతో బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బత్తుల బ్రహ్మారెడ్డి, వైసిపి కనిగిరి నియోజక వర్గ డాక్టర్ దద్దాల నారాయణ, నాయకులు రాజీవ్, బొట్ల సుబ్బారావు, రమణా రెడ్డి, దుంపా చెంచిరెడ్డి, డాకా పిచ్చిరెడ్డి, మెట్టు వెంకటరెడ్డి, వైసిపి నాకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

11న ఎఎన్‌ఎం పదోన్నతుల అక్రమాలపై విచారణ

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డిపిఎం వెల్లడి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలో గ్రేడ్-3 ఎఎన్‌ఎం పదోన్నతులలో అక్రమాలు జరిగినట్లు వచ్చిన ఫిర్యాదులపై ఈనెల 11న డిఎం,హెచ్ఒ కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ డిపిఎం, ఎస్‌డిసి కె.మాధురి తెలిపారు. ఈ విచారణకు పదోన్నతులు పొందిన ఎఎన్‌ఎంలు హాజరు కావాలని ఆమె తెలిపారు. మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు బిళ్ళా చెన్నయ్య గ్రేడ్-3 ఎఎన్‌ఎం పదోన్నతులలో అక్రమాలు జరిగాయని సంయుక్త కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణకు గత నెల 23న ఫిర్యాదు చేశారు. స్పందించిన జేసీ ఈ ఫిర్యాదుపై సమగ్ర విచారణ జరపాలని విపత్తుల నిర్వహణ సంస్థ డిపిఎం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను విచారణ అధికారిగా నియమించారు. అందులో భాగంగా ఈనెల 11న ఉదయం 10.30 గంటలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో విచారణ నిర్వహిస్తున్నారు. మాల మహానాడు రాష్ట్ర అద్యక్షుడు బిళ్ళా చెన్నయ్యతో పాటు గతనెల 17న పదోన్నతులు పొందిన గ్రేడ్-3 ఎఎన్‌ఎంలు హాజరు కావాలని ఎస్‌డిసి కోరారు.

కారుమంచి కాలువపై పర్యటించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-చీమకుర్తి

తెగిన కారుమంచి కాలువ కట్టను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే

వచ్చే సీజన్ లోపు కారుమంచి కాలువ మరమ్మతు పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు సంతనూతలపాడు ఎమ్మెల్యే బిఎన్. విజయ్‌కుమార్ తెలిపారు. నల్లూరి ఫౌండేషన్ అధినేత ప్రవాస భారతీయుడు నల్లూరి వెంకట శేషయ్య, ప్రవాస భారతీయుడు తక్కెలపాటి రమేష్‌తో కలిసి కారుమంచి కాలువపై ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా సాగర్ జెఇ కోటేశ్వరరావుతో మాట్లాడి కాలువ తెగిన ప్రాంతాన్ని, కాలువ మరమ్మతులను గతంలో వేసిన ఎస్టిమేట్లను పరిశీలించారు. అనంతరం కెవిపాలెం లోని నల్లూరి వెంకటశేషయ్య నివాసంలో రైతులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కారుమంచి కాలువ తెగి నాలుగేళ్లు అవుతున్నా వైసిపి హయాంలో పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర మంత్రి లోకేష్ పాదయాత్ర సమయంలో కారుమంచి కాలువ మరమ్మతులు చేపడతామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వెంటనే కాలువ మరమ్మతు చేపడితే పంటలు దెబ్బతింటాయనే ఉద్దేశంతో ఆగినట్లు పేర్కొన్నారు. వేసవిలో కాలువ మరమ్మతుకు ప్రయత్నిస్తున్నట్టు తెలిపారు. గతంలో వేసిన ఎస్టిమేషన్లను డిఎంఎఫ్ నిధులు కేటాయించే విధంగా కలెక్టర్‌తో, ఉన్నతాధికారులతో సంప్రదించి త్వరగా కాలువ మరమ్మతు పనులు చేపట్టడానికి కృషి చేస్తానని తెలిపారు. కారుమంచి కాలువ మరమ్మతులు చేపట్టి త్వరగా నీరు అందించడానికి నల్లూరి ఫౌండేషన్ అధినేత నల్లూరి వెంకట శేషయ్య చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం నల్లూరి శేషయ్యను, ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఎన్నారై తక్కలపాటి రమేష్‌ను రైతులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నం ప్రసాద్, కాట్రగడ్డ రమణయ్య, గొట్టిపాటి రాఘవరావు, రావిపాటి రాంబాబు, కందిమళ్ల గంగాధరరావు, చీమకుర్తి వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ పాలడుగు వెంకటనారాయణ, పుట్ట శ్రీనివాసరావు, సర్పంచి బక్క శ్రీనివాసరావు, గోరంట్ల ప్రసాదు పాల్గొన్నారు.

ముస్లిం మైనారిటీల ఆస్తులను

కార్పొరేట్లకు దోచిపెట్టడానికే వక్ఫ్ బిల్లు సవరణ

సిపిఎం జిల్లా కార్యదర్శి మాబు

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యాదర్శి ఎస్‌కె.మాబు

ప్రజాశక్తి-సంతనూతలపాడు

ముస్లిం మైనారిటీల ఆస్తులను కార్పొరేట్లకు దోచి పెట్టడానికే వక్ఫ్ సవరణ బిల్లును పెట్టారని సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు తెలిపారు. మండల పరిధిలోని పేర్నమిట్ట పీర్లమాన్యంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో వక్ఫ్ బిల్లు సవరణకు వ్యతిరేకంగా ఆదివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పీర్లమాన్యం నుంచి కర్నూల్ రోడ్డు మీదుగా పోలీస్ క్వార్టర్స్ వరకూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం షేక్ మాబు మాట్లాడుతూ వక్ఫ్ సవరణ బిల్లు ద్వారా ఇతర మతస్తులను బోర్డులో చొప్పించడం మత ఉద్రిక్తలను ప్రేరేపించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలకు పూనుకుందన్నారు. దేశ రాజ్యాంగానికి, లౌకిక తత్వానికి, ప్రజాస్వామ్యానికి ప్రమాదకరమైన చర్యలకు కేంద్ర ప్రభుత్వం పూనుకున్నదన్నారు. లౌకిక పార్టీలుగా చెప్పుకునే తెలుగుదేశం, జనసేనలు సవరణ బిల్లుకు మద్దతు ఇవ్వడం లౌకిక తత్వానికి విఘాతం కలిగించడమేనని తెలిపారు. దేశంలో మత విద్వేషాన్ని చిమ్ముతూ లవ్ జిహాద్, ఘర్ వాపసి, కామన్ సివిల్ కోడ్, మసీదుల విధ్వంసం, మూక హత్యలతో హిందూత్వ శక్తులు పేట్రేగిపోతున్నాయన్నారు. రైతులు, కార్మికులు, పేదలు మధ్యతరగతి ప్రజల సంక్షేమం గురించి ఆలోచించకుండా మత ఉద్రిక్తతలు రెచ్చగొట్టే ఉద్దేశంలో భాగంగా ఇలాంటి చట్టాలను ముందుకు తీసుకొస్తున్నారని విమర్శించారు. పథకం ప్రకారమే ముస్లింలు, క్రిస్టియన్లు, కమ్యూనిస్టులపై దాడులు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును వెనక్కి తీసుకొని మతసావ ఎరాస్యాన్ని కాపాడాలన్నారు. లౌకికతత్వాన్ని పరిరక్షించాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బంకా సుబ్బారావు ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు షేక్ యాసిన్, నాయకులు సయ్యద్ హుస్సేన్, షేక్ కాలేషా, షేక్ నూర్ మహమ్మద్, షేక్ చోటు, షేక్ కాసిం, సయ్యద్ మౌలాలి, షేక్ మస్తాన్,షేక్ ఖయ్యూం, షేక్ ఖాదర్, షేక్ సుభాని, మసీదు ప్రెసిడెంట్ షేక్ కాలేషా, షేక్ సుల్తాన్‌బాషా పాల్గొన్నారు.

అత్యుత్తమ ఫలితాల సాధన ధ్యేయం

- గురుకులాల్లో 'ప్రకాశం జిల్లా నమూనా' గా రూపకల్పన
- త్వరలో ఐఐటి - నీట్ కోచింగ్ సెంటర్
- రాష్ట్రంలోనే తొలి డిగ్రీ కాలేజీ జిల్లాలో ఏర్పాటు
- జిల్లా కో ఆర్డినేటర్ డి.జయ

ప్రజాశక్తి - ఒంగోలు సిటీ

అత్యుత్తమ ఫలితాలు సాధనే ధ్యేయంగా గురుకులాలను తీర్చిదిద్దుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల జిల్లా కో ఆర్డినేటర్ డి.జయ తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకులాల్లో 'ప్రకాశం జిల్లా నమూనా' రూపు దిద్దేందుకు ప్రత్యేక కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకులాల్లో కార్పొరేట్ స్థాయి ఉచిత రెసిడెన్షియల్ విద్యనందిస్తూ అత్యుత్తమ ఫలితాలకై కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. నాణ్యమైన పౌష్టికాహారం, మెరుగైన వసతులు,అనుభవజ్ఞులైన అధ్యాపకులచే అత్యుత్తమ భోదన అందిస్తున్నట్లు తెలిపారు. నూతన భవనాలు, వసతులు ,రాష్ట్రంలోనే ప్రయోగత్మాకంగా డిగ్రీ కాలేజీ ఏర్పాటు, ప్రతిష్టాత్మకమైన ఐఐటి/నీట్ కోచింగ్ సెంటర్ లాంటి సదు పాయాలతో గురుకులాల్లో 'ప్రకాశం జిల్లా నమూనా'గా రూపు దిద్దుకోనున్నట్లు జిల్లా కోఆర్డినేటర్ జయ ప్రజాశక్తి ముఖాముఖిలో వివరించారు. అవన్నీ ఆమె మాటల్లోనే...

ఈ ఏడాది నుంచి ఐఐటి/నీట్ కోచింగ్ సెంటర్

ప్రకాశం జిల్లా సింగరాయకొండలోఈ ఏడాది నుంచి బాలికలకు ఇంటర్‌తో పాటు ఐఐటి /నీట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం కానుంది. ఇక్కడ 40:40 చొప్పున సీట్లు లభ్యమవుతాయి. ఇంటర్ ఎంట్రన్స్ పరీక్షలు(2 దశలుగా)నిర్వహించి మెరిట్ పద్ధతిలో సీట్లు భర్తీ చేస్తారు. గతంలో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాదులో మాత్రమే ఇలాంటి కోచింగ్ సెంటర్ ఉండేది. అప్పట్లో రెండు రాష్ట్రాలకు సంబంధించి కేవలం 40:40 సీట్లు మాత్రమే లభ్యమయ్యేవి. కేవలం ఐఐటీ /నీట్ కోచింగ్‌కు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం లాంటి కార్పొరేట్ పట్టణాల్లో రూ రెండు లక్షల పైనుంచి మూడు లక్షలు వరకు ఖర్చు చేయాల్సి వచ్చేది. పైసా ఖర్చు లేకుండా ఇక్కడ ఇంటర్ తో పాటు ఐఐటి/నీట్ కోచింగ్ అందుబాటులో తేవడానికి మంత్రి స్వామి ప్రత్యేక కృషి చేశారు. ఐఎఫ్ బి

ప్యానెల్స్, స్టడీ లైట్స్, అధునాతనమైన డెస్కకం బెంచెస్ ఏర్పాటు చేశారు. సుశిక్షితులైన అధ్యాపకుల నియామకం కోసం కృషి చేస్తున్నారు. త్వరలోనే క్లాసులు ప్రారంభిస్తారు.

రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ గా డిగ్రీ కాలేజీ

గురుకులాల్లో రాష్ట్రంలోనే ప్రయోగాత్మాకంగా సింగరాయకొండలో డిగ్రీ కాలేజీని పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రారంభించడానికి మంత్రి స్వామి కషిచేస్తున్నారు. వచ్చే విద్యాసంవత్సరానికి కాలేజీ రూపుదిద్దుకుంటుంది. బాలికలు ఇంటర్ తోనే చదువు ఆపేస్తున్న నేపథ్యంలో మంత్రి ప్రత్యేక చొరవ తో డిగ్రీ కాలేజీ ఏర్పాటుకు తీవ్ర ప్రయత్నం సాగించారు. దీని ద్వారా డిగ్రీ లాంటి పైచదువులకు వెసులుబాటు కలుగుతుంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణలో విజయపురిసౌత్‌లో ఇలాంటి సదుపాయం ఉంది. తొలిసారి రాష్ట్రంలో ప్రకాశం జిల్లాకు ప్రాధాన్యత లభించింది.ఇక్కడ బిఎ, బికాం, బిఎస్‌సివంటి కోర్సులు అందుబాటులోకి తెస్తారు.

24వరకూ సీనియర్ ఇంటర్ తరగతులు...

ఇంటర్ బోర్డు సూచనలకు కను గుణంగా ఈ నెల 24వరకూ సీనియర్ ఇంటర్ విద్యార్థులకు క్లాసులు నిర్వహిస్తున్నారు. సిలబస్‌తో పాటు, కంపెటేటివ్ ఎగ్జామ్స్ పట్ల అవగాహనకల్పించడం, సామాజిక స్పృహ అలవాటు కావడానికి ఈ తరగతులు దోహదపడతాయి.

7నుంచి సమ్మెటివ్ ఎగ్జామ్స్

ఈ నెల 7నుంచి 5వ తరగతి మొదలు 9వ తరగతి వరకూ సమ్మెటివ్ ఎగ్జామ్స్ నిర్వహిస్తున్నాము.వేసవి సెలవులు ప్రకటించక ముందే పేపర్లు వేల్యూ చేయించి విద్యార్థులకు మార్కులు అందజేస్తాం. గత ఏడాది సాధించిన ఫలితాల స్ఫూర్తితో ఈ ఏడాది మెరుగైన ర్యాంకుల సాధన దిశగా అధ్యాపకులు కృషి చేశారు.

పాఠశాలల భవనాల అభివృద్ధి

'ప్రధాన మంత్రి అనుసంచిత్ జతి అభ్యుదయ యోజన' పథకం క్రింద జిల్లాలో సింగరాయకొండ, కొండపి, చీమకుర్తి, దర్శి,వెలుగొండ, దూపాడు, మార్కాపురం, రాచర్ల, అర్ధవీడు గురుకులాలు ఎంపికయ్యాయి. ఈ పథకం ద్వారా ఆయా గురుకులాల్లో డార్మిటరీ, డైనింగ్ హాల్, కిచెన్ వంటి సదుపాయాలు కల్పిస్తారు. సింగరాయకొండ, కొండపి, చీమకుర్తి, దర్శి, దూపాడు, అర్ధవీడు పాఠశాలకు రూ.10 లక్షల చొప్పున మరమ్మతులకు నిధులు కేటాయించారు, పనులు జరుగుతున్నాయి. 11గురుకులాల్లో టాయిలెట్ల నిర్మాణానికి ఆర్‌డబ్ల్యుఎస్ ద్వారా మంజూరయ్యాయి. వెలుగొండ, అర్ధవీడులో కొత్త డార్మిటరీల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాము. ఇవన్నీ పూర్తయితే ప్రకాశం జిల్లా రాష్ట్రంలో నమూనాగా గుర్తింపు పొందుతుంది..